
నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 02 ఆగస్టు 2023 | 1

'అరూరి'కి అసమ్మతిపోటు

తెర వెనుక 'పెద్దలు'... సద్దుమణిగేదెలా..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బిఆర్ఎస్‌లో పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ రాజకీయాలు వంటపట్టించుకు న్నట్లు కనిపిస్తుంది. సొంత ఎమ్మెల్యేను ఓడించడానికి వ్యూహాత్మకంగానే పావులు కదుపుతున్నట్లు కనిపిస్తుంది. దీనికి వర్ధన్నపేట నియోజకవర్గమే ప్రత్యక్ష నిదర్శ నం. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వర్ధన్నపేటలో ఈ సారి 'అరూరి'కి ఎంత మెజార్టీ ఇస్తా రని బహిరంగంగానే అడిగిన విష యం తెలిసిందే. తద్వారా ఈసారి ఎన్నికల్లో వర్ధన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థి 'అరూరి' అనేది స్పష్టమైం ది. ఈ క్రమంలోనే అసమ్మతి షురూ అయ్యింది. 'అరూరి' ప్రవర్తన ఎన్నికల ముందే నచ్చకపోవడానికి కార ణాలు ఏమిటీ ? అనేది చర్చనీయాంశంగా మా రింది. అసమ్మతి నేతలంతా ఒకప్పుడు 'అరూరి'తో అంట కాగినవారే కావడం గమనార్హం. గత తొమ్మిదేండ్లు అందరూ బాగానే వున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపించిన క్రమంలో అసమ్మతిరాగం అందుకోవడం వ్యూహాత్మకంగానే కనిపిస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వర్ధన్న పేట అసమ్మతి నేతల వెనుక బలమైన నేతలున్నారని బీఆర్ ఎస్ వర్గాల్లో బహిరంగ చర్చ కొనసాగుతుంది. ఇప్పటి వరకు 'అరూరి'కి గట్టి పోటీ లేదని భావిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ అసమ్మతి నేతలే రోకటిపోటులా మార డం ఆసక్తికరంగా మారింది. మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రంగంలోకి దించి అసమ్మతి నేతలతో చర్చించిన నేపథ్యం లో ఈ నేతలే పార్టీలో విభేధాలు లేవని మీడి యానే వక్రీకరించిందని బహిరంగంగా మీడి యాపై ఆరోపణలు సంధించారు. అలాంటి నేత లు ఇప్పుడు రహస్యంగా సమావేశాలు ఏర్పాటు చే సుకొని ఎత్తులకు పైఎత్తులు వేస్తుండడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట (ఎస్సీ) నియోజ కవర్గానికి ప్రత్యేక స్థానముంది. ఈ నియోజకవర్గం నుండి కీలక నేతలు రాష్ట్ర నేతలుగా ఎదిగారు. మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వినోద్‌కుమార్‌లు ఈ నియోజకవర్గానికి చెందిన వారే. గత రెండు శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అరూరి రమేష్ భారీ మెజార్టీతో విజయం సాధించిన విషయం విదితమే. ఈ క్రమంలో వరంగల్ పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వర్ధన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా అరూరి రమేష్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. అప్పటి వరకు ఎలాంటి అసమ్మతి లేని వర్ధన్నపేట నియోజక వర్గంలో 'అరూరి'ని ఖరారు చేశాక అసమ్మతి పుంజుకోవడం అనుమానాలకు తావిస్తుంది. రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన 'అరూరి' సహజంగానే మంత్రి పదవిని ఆశించారు. మూడోసారి 'అరూరి' ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవికి గట్టిపోటీదారుడవుతాడనేది బహిరంగ రహస్యమే. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే రమేష్‌కు పార్టీ టికెట్ రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఒకవేళ పార్టీ టికెట్ ఇచ్చినా ఓడిస్తే మంత్రి పదవికి పోటీ వుండదని భావిస్తున్న కీలక నేతలే అసమ్మతి నేతల వెనుక వుండి తతంగం నడిపిస్తున్నారన్న ప్రచారం జ రుగుతుంది. అయితే వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సద్దుమణిగేదెలా..? అన్నది పార్టీ వర్గాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కీలక నేతలున్న ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఒక వర్గం ఎత్తులు పైఎత్తులు వేస్తూ 'అరూరి'కి తప్పా ఎవరికి పార్టీ టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని చెబుతుండడం విశేషం. ఈ నియోజకవర్గం నుండి వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. అసమ్మతి నేతలు ఎంపి దయాకర్‌కు మద్దతుగా ఈ వ్యవహారం నడుపుతు న్నట్లు కనిపిస్తున్నా, అకస్మాత్తుగా ఎంపిపై ఈ నేతలకు ఎందుకు ప్రేమ పుట్టిందనేది ఎవరికీ అర్థం కావడం లేదు. మద్దతు ఇస్తున్న అసమ్మతి నేతలు సీనియర్ నేతలు కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది మంత్రి దయాకర్‌రావుకు కీలక అనుచరులుగా వున్న నేతలు కావడం పలు సందేహాలకు తావిస్తుంది. ఏదేమైనా ఇప్పటి వరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు పోటీ లేదని భావిస్తున్న తరుణంలో పార్టీ సీనియర్ నేతలే కలకలం సృష్టించడం పార్టీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది.

'అరూరి' ప్రవర్తనపై విమర్శలు

ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రవర్తనపై తాజాగా వస్తున్న విమర్శలు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా వున్నాయి. కేవలం వర్ధన్నపేట నియోజకవర్గమే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఎమ్మెల్యేల ప్రవర్తనపై ఉద్యమకారులకు తీవ్ర అసంతృప్తి వుంది. ఎన్నడూ లేనిది అసమ్మతి నేతలు నేడు ఉద్యమకారులమంటూ గళం విప్పడం గమనార్హం. అసమ్మతి నేతలుగా వ్యవహరిస్తున్న నేతలు గత తొమ్మిదేండ్లు ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో అన్ని పనులు చేయించుకున్నవారేనని 'అరూరి' వర్గం చెబుతుంది. పలు సందర్భాల్లో నేడు అసమ్మతి నేతలుగా అవతారమెత్తిన నేతలు ఎమ్మెల్యేకు సమాంతరంగా అధికారాన్ని చెలాయించిన వారే కావడం గమనార్హం. ఎన్నడు లేనిది ఎన్నికల ముందే అసమ్మతి గళం విప్పడం చర్చకు దారితీసింది.



పత్తి పంట పీకేసిన ఫారెస్టు అధికారులు

బోరుమన్న రైతు దంపతులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కోమటిపల్లి-కొత్తూరు ప్రాంతంలో 20 ఏళ్లుగా సాగులో ఉన్న పోడుభూమిలో వేసుకున్న పత్తి పంటను ఫారెస్టు అధికారు మంగళ వారం పీకేశారని కోమటిపల్లికి చెందిన బాలగాని మల్లేష్ అనూష దంపతులు బోరుమన్నారు. గ్రామానికి చెందిన సన్న చిన్నకారు రైతులు కోమటిపల్లి కొత్తూరు మధ్యలో 20 ఏళ్ల క్రితం పోడుభూములు చేసుకుని ప్రతి ఏటా సాగు చేకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల పోడు భూములకు పట్టాలు ఇచ్చే సమయంలో సైతం ఫారెస్టు అధికారులు సర్వే చేసి తిమ్మంపేట సెక్షన్ కంపార్టుమెంట్ 10 ఉందని తమకు నివేదికలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి ఏటాలాగే ఈ సంవత్సరం కూడా పత్తి వేసుకన్నామని ఏపుగా పెరిగిన పత్తి చేనును మంగళవారం ఉదయం పది మంది ఫారెస్టు అధికారులు తాము లేని సమయంలో వచ్చి పంటను పీకేశారని మల్లేష్ అనూష దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటను పీకేసి ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

రిజర్వు ఫారెస్టులో సాగు : డీఆర్వో రజిత

కోమటిపల్లి కొత్తూరు బీట్ పరిధిలోని 307 సర్వే నెంబర్ రిజర్వు ఫారెస్టని డిప్యూటీ రేంజి అధికారి రజిత అన్నారు. 2022 అక్టోబర్ లో అక్రమ పోడు చేస్తున్న రైతులు ఇకపై అట్టి భూమిలో సాగు చేయమని రాతపూర్వకంగా స్టాంపు పేపర్లలో రాసిచ్చారని తెలిపారు. ఇటీవల కొందరు రైతులు రిజర్వు ఫారెస్టు భూమిలో సాగు చేస్తున్నారని తమకు వచ్చిన సమాచారం మేరకు మంగళ వారం ఆ ప్రాంతానికి వెళ్లగా భూమిలో పత్తి పంట సాగులో ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను తొలగించినట్లు తెలిపారు. ఇకపై సర్వే నెంబరు 307 రిజర్వు ఫారెస్టు భూమిలో ఎవరు సాగు చేసినా చర్యలుంటాయన్నారు.



తునికాకు బోనస్ నిధులు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం ధర్నా

నవతెలంగాణ-వాజేడు

తునికాకు బోనస్ నిధులు మంజూరైన, లబ్ధిదారులకు పంపిణిలో చేయడంలో ఫారెస్ట్ అధికారులు జాప్యం చేస్తున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సాధించుకున్న బోనస్ డబ్బులు చెల్లించటం లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావుద్ అన్నారు. ప్రజాసంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో మంగళవారం వాజేడు మండల కేంద్రంలోని ఫారెస్ట్ బీట్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి బీట్ అధికారి మడప వాసుకి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం దావుద్ మాట్లాడుతూ 2016 నుండి తునికకు కార్మికులకు ఇవ్వాల్సిన 250 కోట్లు చెల్లించలేదని, ఫారెస్ట్ అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో బోనస్ చెల్లించినప్పటికి ములుగు జిల్లాలో జాప్యం చేస్తున్నారని అన్నారు. మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ బోనస్ చెల్లింపులో జాప్యం చేస్తే జిల్లా ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జజ్జరీ దామోదర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కష్టబాబు, నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, పెదం రమాదేవి, తోలేం ముత్తయ్య, పాయం కుమారి, తుమ్మ దేవేంద్ర, అంగాల వెంకటస్వామి, గొంది సీత, దుబ్బా లలిత, లంజపల్లి సమ్మలు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

సీఐటీయూ రాష్ట్ర నేతలు రాములు, మధు పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శి బి.మధు పిలుపునిచ్చారు. మంగళవారం జగన్నాథం భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం లిజిల్లా అధ్యక్షులు ఆకుల రాజులి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పౌరులకున్న ప్రాథమిక హక్కులను సైతం పాతరేస్తున్నదని, సామాన్యులపై భారాలు సంపన్నులకు వరాలు అందించే విధంగా పాలన సాగిస్తున్నదని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతున్నదని విమర్శించారు. అనేక త్యాగాలు, రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేయటం వలన కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మంగళం పాడిందని, సమ్మె హక్కును కాలరాస్తుందని, పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలివేటు వేస్తున్నదని, 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తుందని, స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రతకు నోచుకునే పరిస్థితి లేదని, కార్పొరేట్ల, యాజమాన్యాల లాభాల కోరల్లో కార్మికుల జీవితాలను బలి చేస్తుందని విమర్శించారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించడం లేదని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం అనే నినాదంతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న మండల కేంద్రాల్లో, 10న జిల్లా కేంద్రంలో జరిగే మహా పడావ్‌లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, దుండి వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, చింత మౌనిక, తాడబోయిన శ్రీశైలం, దాసరి మల్లేశం, సంపూర్ణ, స్నేహబిందు, ఉప్పలయ్య, అప్పిరెడ్డి, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ డీసీపీ మురళీధర్‌కు ఐపీఎస్‌గా పదోన్నతి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైమ్ డీసీపీ దాసరి మురళీధర్‌కు ఐపిఎస్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు మంగళవారం మురళీధర్, పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందచేశారు.

నలుగురు ఇన్స్‌పెక్టర్ల బదిలీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ ఉత్తర్వు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఎస్ శ్రీనివాస్ వర్ధన్నపేటకు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి. బాబు లాల్ విఆర్‌కు, పోలిస్ కమిషనరేట్ కార్యాలయం నుండి ఇన్స్‌పెక్టర్ పి. వెంకన్న వరంగల్ ట్రాఫిక్‌కు, విఆర్‌లోని కె సూర్యప్రసాద్‌ను సిసిఎస్‌కు బదిలీ చేశారు.

పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

భారీ వర్షాల వరద ప్రభావిత ప్రాంతాలలో పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డిఓ, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టెలికాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 25 నుండి భారీ నుండి అతిభారీ వర్షాలు పడిన కారణంగా ఏటురునాగారం, తాడ్వాయి మండలాలలో అధిక నష్టం జరిగిందని, కొండాయి గ్రామంలో వరదలతో ముంపునకు గురైందని, 31 న రాత్రి ఆ గ్రామంలోని 116 నివాసితులందరికీ ఏటూరు నాగారం లోని బాలికల కోసం పోస్ట్ మెట్రిక్ హాస్టల్ పునరావాస కేంద్రానికి మార్చడమైనదని తెలిపారు. పూర్తిగా ప్రజలు కోలుకునే వరకు పునరావాస కేంద్రాలు కొనసాగుతాయని కేంద్రంలోనే ఉండాలని అన్నారు. 3 సార్లు ఆహారం, తాగునీరు , వైద్య సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు అందిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సమీపంలోని ఆసుపత్రి లేదా జిల్లాకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొండాయి గ్రామానికి 15పంచాయతీ కార్యదర్శులను నియమించి, ప్రతి షిఫ్ట్‌కు 5గురు వరదల కారణంగా ఏర్పడిన చెత్తను తొలగించి, మొత్తం గ్రామాన్ని సాధారణ స్థితికి తీసుకురావడం, కొండాయి గ్రామం పరిసరాలు పారిశుధ్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నష్టాల అంచనా రూపకల్పన నిష్పక్షపాతంగా తయారు చేయాలని చెప్పారు. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, నీటి నిల్వల్లో ఆయిల్బాల్స్, టెమాఫాస్ స్ప్రేయింగ్ చేయాలని, ఫాగింగ్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలిన గ్రామాల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర మందులు స్టాకు ఉంచాలని చెప్పారు. సంక్షేమ హాస్టళల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించి వ్యాధులు ప్రబల కుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. చెరువులు తనిఖీ చేసి పటిష్టతకు చర్యలు చేపట్టాలని సూచించారు.

కొండాయి గ్రామం ఖాళీ....

ఏటూరు నాగారానికి తరలింపు

350 మందిబాధితులకు పునరావాసం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లోని ముంపు ప్రాంతమైన కొండాయి గ్రామాన్ని మంగళవారం గ్రామస్తులు ఊరిని విడిచిపెట్టారు. కొండాయి తో పాటు మల్యాల, ఎలిశెట్టిపల్లి గ్రామాల నుండి సుమారుగా 350 మంది బాధితులను మంగళవారం అధికారులు ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. కొండాయి, మల్యాల వెళ్లేందుకు అడ్డుగా జంపన్నవాగు ఉదతంగా ఉండడంతో కాలినడక ప్రజలు దాటే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటి వరకు కొండాయిలో 9 మంది మతి చెందగా వరదల వల్ల వచ్చిన చెత్తాచెదారం, పాడైపోయిన బియ్యం, ఇతర వంట సామాగ్రితో ఆ ప్రాంతం దుర్వాసన లేస్తుంది. అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, మళ్లీ వర్షాలు వస్తే వరదలు వస్తాయని రెండు రోజులుగా అధికారులు గ్రామస్తులను గ్రామాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఐటీడీఏ పీఓ అంకిత్, ఏఎస్పీ సంకీర్త్‌లు లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ముంపు ప్రజలకు అవగాహన కల్పించి ప్రైవేటు వాహనాల్లో మండల కేంద్రానికి తరలించారు. పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో కొండాయి గ్రామస్తులు, గిరిజన భవనంలో మల్యాల గ్రామస్తులు, వైటీసీ కేంద్రంలో ఎలిశెట్టిపల్లి ప్రజలకు పునరావాసం కల్పించారు. భోజనం, తాగునీరు, వైద్య సేవలను అందజేస్తున్నారు. ఐటీడీఏ ఏటీడీఓ దేశిరాం భోజన వసతి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హెచ్‌డబ్ల్యూఓలు చక్రపాణి, శ్రీలత బాధితులకు సేవలు కల్పిస్తున్నారు.



మెడికల్ క్యాంప్

పునరావాస కేంద్రానికి వచ్చిన శరణార్థులకు అనారోగ్య సమస్యలకు వెంటనే చికిత్సలు అందించేందుకు రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల వద్ద హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ఆటో కార్మికుల సంక్షేమానికి కషి చేస్తూ అండగా ఉంటామని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో జిల్లాలో ఉన్న 5000 మంది ఆటో డ్రైవర్ ల సౌకర్యార్థం రూ.30లక్షలతో ఆటో యూనియన్ కార్యాలయం, ప్రహరీ నిర్మాణ పనులు, టాయిలెట్స్ నిర్మాణాలకు భూమి పూజ చేసి సంబరాలు జరుపుకున్నారు. గాంధీ చౌక్ నుండి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే స్వయంగా ఆటో నడిపి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లైసెన్స్ లేని ప్రతి ఆటో డ్రైవర్కి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆటో కార్మికులకు గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఇన్సూరెన్స్ లు అందజేస్తామని ప్రకటించారు.ఆటో నడిపే ప్రతి ఒక్కరు ప్రభుత్వం పట్ల బాధ్యత యుతంగా ఉండాలని, రవాణా ప్రమాణాలను పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రయాణికులతో ఎల్లప్పుడూ సోదర భావంతో మెలగాలని వారు చేరుకునే గమ్యాలకు స్థానాలకు సురక్షితంగా చేర్చాలని సూచించారు. జిల్లాలోని ఆటోలన్నీటికి సరి అయిన ధ్రువ పత్రాలు ఉండాలని, లేనివారికి జీఎంఆర్ ట్రస్టు ద్వారా శిక్షణ ఇచ్చి లైసెన్స్ లు పొందే వరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆటో యూనియన్ ద్వారా ఐకమత్యంగా ఉండాలని, జీవితంలో మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆటో యూనియన్ కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేసి, స్వయంగా తానే వడ్డించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆటో యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



పండ్లతోటల సాగుకు భూమిని గుర్తించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

నిర్దేశిత లక్ష్యం మేరకు పండ్ల తోటల సాగుకు సంబంధించి భూమి తోరగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం పండ్ల తోటల సాగుకు తీసుకోవాల్సిన చర్యలు, గిరి వికాసం పథకం అమలు పై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హార్టికల్చర్, వ్యవసాయ అధికారులు, ఎంపిడిఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 265 మంది రైతులకు సంబంధించి 458 ఎకరాల భూమి పండ్ల తోట సాగు కోసం గుర్తించడం జరిగిందని, గిరి వికాసం పథకం కింద 133 మంది రైతులకు 374 ఎకరాలలో బోర్లు ఏర్పాటు కోసం గుర్తించడం జరిగిందని అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ పండ్ల తోటల సాగుకు 5 ఎకరాల లోపు భూమి, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ఎస్సీ, ఎస్టీ, సన్న , చిన్న కారు రైతులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడానికి అర్హులని అన్నారు. వీరికి సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు పండ్ల తోటల పెంపకానికి అవస రమైన పెట్టుబడిని ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. జూలై 31 వరకు దాదాపు 713 ఎకరాల భూమి గుర్తించాల్సిన అవసరం ఉందని, రెండు రోజుల్లో పెండింగ్ భూమిని గుర్తించాలని సూచించారు. ఉద్యాన పంటలను సాగుపై విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులను రెండు రోజుల్లో ఎంపిక చేయాలని అన్నారు. ఎంపికైన రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం, చిన్న సన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అన్నా రు. జులై చివరినాటికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆగస్టు నెలాఖరు వరకు డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి, ఉపాధి హామీ పథకం కింద గుంతలు తవ్వి పండ్ల మొక్కలు నాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పీడీ పురుషోత్తం, ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం



నవతెలంగాణ- ములుగు

వెంకటాపూర్ మండలంలోని బుర్గుపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మారేడు గోండ చెరువు గండి పడి తెగిపోయి ముంపునకు గురైన 136 కుటుంబాలకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సహకారంతో ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం,మ్యాట్ బట్టలతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అందించారు. ఇదే గ్రామానికి చెందిన బండ సారయ్య, సారమ్మ,రాజమ్మలు బుర్గుపేట మారేడు గుండ చెరువు తెగి కొట్టుకుపోయి మరణించిన కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొచ్చు అశోక్ 10 వేల సాయం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైస ప్రభాకర్ 50 కేజీల బియ్యం సీతక్క చేతుల మీదుగా మృతులకు కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టంతోపాటు ఆస్తి నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. మృతిచెందిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయం అందించాలని కోరారు.

దాతల సహకారం మరువ లేనిది : ఎమ్మెల్యే సీతక్క

బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

వెంకటాపూర్ మండలంలోని చతారజుపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన 35 బాధిత కుటుంబాలకు 10 కేజీల బియ్యంతో పాటు రూ.500 విలువైన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే సీతక్క మంగళవారం అందించారు.

కేశవాపూర్ పో ఊర చెరువును పరిశీలన

వెంకటాపూర్ మండలం లోని కేశవ పూర్ గ్రామంలో ఉన్న ఊర చెరువు కట్టను ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరిశీలించారు. కట్టకు మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామస్తులు వినతి పత్రం అందించగా ఆమె మాట్లాడారు. 2016 లో ఊర చెరువు మరమ్మత్తుల కోసం రూ.కోటి9లక్షలు మంజూరయ్యాయని, కాంట్రాక్టర్ పనులు నాణ్యతతో చేయకపోవడంతో వర్షాలకు ఊర చెరువు కట్ట సుమారు 150 మీటర్లు కూలిపోయిన పరిస్థితి ఏర్పాడిం దన్నారు. చెక్ డ్యాం కూడా తెగిపోయిందని అన్నారు. జిల్లా ఐబీ అధికారులు ఊర చెరువు మరమ్మతులు చేపట్టాలని సీతక్క ఫోన్ ద్వారా వివరించారు. ఆమెవెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అనుబంధ సంఘాల జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక మేటలు వేసిన పొలాలను సరి చేయాలి

గోవిందరావుపేట : అకాల వర్షాలు అంతులేని వరదలతో కోతలకు గురైన, ఇసుక మేటలు వేసిన పంట పొలాలను ప్రభుత్వం సరిచేసి పంటలకు అను కూలంగా మార్చాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లవాగు పరివాహక ప్రాంతంలో వరదలకు కొట్టుకుపోయిన పంట పొలాలు, భూములను ఆమె పరిశీలించి మాట్లాడారు. గుండ్ల వాగు పరివాహక ప్రాంతంలో వరదల వల్ల భూములు పంటలకు అనుకూలంగా లేకుండా పోయాయన్నారు. గుండ్ల వాగు, దయ్యాల వాగు, జంపన్న వాగు పరివాహక ప్రాంతాల పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించి ఎకరానికి రూ.30000 నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఇసుక మేటలు పెట్టిన పొలాలు సాగుకు పని చేయని ఇసుక రవాణాకు అనుమతించాలని, వరదల్లో కొట్టుకుపోయిన మోటర్లకు ఐటిడిఏ, ఎస్సి.కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ల ద్వారా మోటార్లు ఇప్పించాలన్నారు. కూలిపోయిన వంతెనలకు మరమ్మత్తు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, తండా కష్ణ, గుండె శరత్, లకావత్ జుమ్మిలాల్, వాసం వెంకటేశ్వర్లు, లకావత్ తుకారాం, కుంజ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వరదల్లో నష్టపోయిన రైతాంగానికి అండగా ప్రభుత్వం : జెడ్పీ చైర్మన్లు పుట్ట, జక్కు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో పంటలు, పొలాలు ఇసుక మేటలు, ఇండ్లలో నీరు చేరి నష్టపోయిన బాధితులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పి చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిని భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలిని తాడిచెర్ల, మల్లారం, చిన్నతూండ్ల, రావులపల్లి గ్రామాల్లో వరదల్లో దెబ్బతిన్న పొలాలను, ఇండ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు బాధిత రైతులు, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి ప్రభుత్వం త్వరలో అధికారులతో సర్వేలు నిర్వహించి పరిహారం అందజేస్తుందన్నారు.ఈ గ్రామాల్లో 2.800 ఎకరాల్లో ఇసుక దిబ్బలు,200 ఇండ్లలోకి నీరు చేరి లక్షల్లో నష్టం జరిగిందన్నారు.మానేరు ముంపు ప్రాంతాల్లో భద్రాచలంలో కట్టినట్లుగా కరకట్టలు కట్టాలని సీఎంను కోరుతామన్నారు.బాధితులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు,స్తంభాల పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు ఎండి తాజాద్దీన్, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, పీఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,సర్పంచ్ లు పులిగంటి మమత నర్సయ్య, ప్రమిలా రాజు నాయక్, అధికారప్రతినిది, కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య,యూత్ అధ్యక్షుడు జగరి హరిశ్,యాదగిరి రావు,విజయగిరి రాజు,శ్రీనాత్,మంథని మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు,సింగిల్ విఎండో డైరెక్టర్ రాజేశ్వ రావు, రాములు,అక్కిమావేన సుమన్,వెంకట్రాజం పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌గా కె వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అదనపు కలెక్టర్ రెవెన్యూ గా కె. వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటేశ్వర్లు ను జయశంకర్ భూపాల పల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు స్వీకరించే ముందు కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిశారు.

అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతోనే...

వరదల నష్టం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ

నవతెలంగాణ - ములుగు



అకాల భారీ వర్షాల వల్ల వరదల నష్టం ప్రభుత్వం అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతోటే జరిగిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో సంభవించిన వరదల నష్టాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. మంగళవారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ రెండు జిల్లా ల్లో మోరంచ, కొండాయి గ్రామాలలో వరదల వల్ల చనిపోయిన ఒక్క కుటుం బానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పశువులను కోల్పోయిన రైతులకు రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. దెబ్బతిన్న ఇండ్లకు రూ.50వేల చొప్పున ముందస్తు సాయం అందిం చాలని డిమాండ్ చేశారు. నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణాలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు ఆరు నెలల పాటు ప్రభుత్వాన్ని అన్ని విధాల నిత్యవసర సరుకులు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఇన్‌చార్జి గుగ్గిల పీరయ్య, ఎమ్మార్పీఎస్ చతిస్గడ్ రాష్ట్ర ఇన్‌చార్జి ఇరుగు పైడి, తెలం గాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, ఎంఎస్పి జిల్లా నాయకులు మడిపల్లి శ్యాంబాబు, గజ్జల్ల ప్రసాద్, వావిలాల స్వామి, జన్ను రవి, ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కర్ణాకర్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నెమలి నరసయ్య, ఎంఎస్పి నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

లిక్కర్ షాపుల నిర్వాహణకు పెసా గ్రామసభలు

నవతెలంగాణ-మంగపేట



మంగపేట షెడ్యూల్ ప్రాంతంలోని తిమ్మంపేట, మల్లూరు, వాగొడ్డుగూడెం గ్రామాల్లో లిక్కర్ రిటైల్ షాపుల నిర్వహాహణకు పెసా గ్రామ సభలు నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీఓ శ్రీదర్ లు తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాల్లో ఎంపీఓ పి.శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెసా గ్రామ సభలకు జిల్లా పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ హాజరై లిక్కర్ షాపుల నిర్వాహణ, బాధ్యతలు, విధుల గురించి గిరిజనులకు వివరించినట్లు తెలిపారు. మల్లూరు గ్రామంలో 220 ఓటర్లకు గాను 101 మంది, వాగొడ్డుగూడెంలో 180 ఓటర్లకు గాను 45 మంది, తిమ్మంపేటలో 450 ఓటర్లకు గాను 84 మంది ఓటర్లు హాజరైనట్లు తెలిపారు. పెసా నిభందనల మేరకు కోరం పూర్తి కావడంతో సభలు విజయవంతం అయినట్లు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.



తక్షణ సాయం రూ.లక్ష అందించాలి

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహరాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

వరద బాధితులకు తక్షణ సాయం కింద లక్ష రూపాయలు అందించాలని భూపాలపల్లి మండలం మోరాంచపల్లిలో ఇంత ఆస్తి నష్టం ప్రాణనష్టం జరగడానికి పూర్తి బాధ్యుడు జిల్లా కలెక్టర్ భవేష్ మీశ్రా కారణమని, ఆయన నిర్లక్ష్యం వల్లే ఇంత ఘోరం జరిగిందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ మండిపడ్డారు. మంగళవారం భూపాలపల్లి జిల్లాలో వరదలతో సతమతమవుతున్న మొరంచపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితుల ఇల్లు పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు చెరువులు తెగిపోయిన ప్రభుత్వం ఏమాత్రం అంచనా వేయకపోగా నలుగురు మనుషులతో పాటుగా కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు. గోర్లు, బర్లు పశుసంపద వరదల కొట్టుక పోయిందన్నారు. దీనంతటికీ కారణం ప్రభుత్వమేనని, ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న కలెక్టరేనని ఆరోపించారు. ముందే అంచనా వేసి హైదరాబాదు నుంచి రెండు హెలికాప్టర్లు తెప్పించి ఉంటే ప్రాణం నష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి జిల్లాలో పరిపాలన కాకుండా బీఆర్ఎస్‌తో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధితులందరికీ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. 22 ఏళ్ల కిందట భారీ వర్షాలతో వరదల గురైన ఈ ప్రాంతాన్ని బ్రిడ్జిలు కట్టిన అన్ని శాఖల ఇంజనీర్లు కలెక్టర్ ప్రభుత్వం అంచనా వేయకపోవడం, కనీసం రెండు సేఫ్టీ హెలికాప్టర్లు ఇక్కడ ముందస్తు ఉంచకపోవడం దారుణం అన్నారు. బాధితులకు తక్షణ సాయం కింద రేపటి సాయంత్రం లోగా ప్రతి ఇంటికి ప్రతి బాధితునికి రూ.లక్ష ఆర్థిక చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రోడ్లన్నీ దిగ్బంధం చేసి మహ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, జిల్లా నాయకులు కండే రవి , దొమ్మటి రవీందర్, మంద రమేష్, చిట్యాల శ్రీనివాస్, మంగలపెల్లి రాజ్ కుమార్, పుల్ల అశోక్, మోరే ప్రవీణ్, మండల , గ్రామ డీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో పాటు బొమ్మపూర్ గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. వెటర్నర్ డాక్టర్ మల్లేష్ హాజరై మాట్లాడారు. 105 మూగజీవాలకు టీకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ డాక్టర్ సరళ, సిబ్బంది కళ్యాణ్ నాగభూషణం, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

మావోయిస్టు ముఖ చిత్రాలతో వాల్ పోస్టర్లు విడుదల

నవతెలంగాణ-మహాదేవపూర్

సీఐ టీ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్లఓ మావోయిస్టుల సంబంధించి వాల్ పోస్టర్స్‌ని ఆవిష్కరించారు. నక్సలైట్ల సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచి బహుమానం అందిస్తామని అన్నారు. పోస్టర్స్ ని బస్టాండ్ ల లో మార్కెట్, ఇతర ప్రాంతాలలో అంటించారు. మహాదేవపూర్ ఎస్సైలు ఎం రాజ్‌కుమార్ భవాని సెన్ పాల్గొన్నారు.

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మహదేవపూర్, పలిమెల మండలంలో పలుచోట్ల మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించి, మావోయిస్టు ముఖ చిత్రాలతో వాల్ పోస్టర్లును విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐలు అరుణ్, రాజ్‌కుమార్ మాట్లాడుతూ పోస్టర్లు లోని మవోయిస్టుల సమాచారం అందించిన వారికి నగదు బహుకరిస్తామని తెలిపారు. గ్రామాలలో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అలాగే మావోయిస్టులకు సహకరించినా, ఆశ్రయం కల్పించినా నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనుమానితులకు, కొత్త వారికి ఆశ్రయం కల్పించొద్దని అన్నారు. సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రాల పంపిణీ

కాటారం : మావోయిస్టు పార్టీకి చెందిన నక్సలైట్ల ఆచూకీ సమాచారం ఇవ్వాలని కాటారం ఎస్సై అభినవ్ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రాంతాలలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని వారి ఆచూకీ తెలపాలని కోరుతూ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రచురించిన కరపత్రాలను కాటారం ఎస్సై అభినవ్ పంపిణీ చేశారు. మంగళవారం కాటారం మండల కేంద్రమైన గారే పల్లిలో ఆటో డ్రైవర్లకు కరపత్రాలు అందజేసి, నిషేధిత మావోయిస్టు నక్సలైట్ గ్రూపుకు చెందిన తీవ్రవాదులు ఎక్కడైనా కనిపించినట్లయితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై అభినవ్ తెలిపారు.

ఏజెన్సీ గ్రామాల్లో ముమ్మర తనిఖీలు

మహాముత్తారం : అనుమానితులు ఏజెన్సీ గ్రామాల్లో సంచరించినట్లయితే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సుధాకర్ అన్నారు. మంగళవారం. మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో మహా ముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ స్పెషల్ పార్టీ బందంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం మాట్లాడారు... గ్రామంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ఎవరైనా అనుమానితులు గ్రామంలో సంచరించినట్లయితే వివరాల తెలియజేయాలని, మావోయిస్టు సిద్ధాంతాలుకు కాలం చెల్లిందని, వారికి ప్రస్తుతం సమాజంలో చోటు లేదని తెలియజేశారు. అలాగే పిల్లలను స్కూలుకు పంపాలని వారిని ప్రయోజకులను చేయాలని, గ్రామస్తులు గుడుంబా తయారీకి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి 'శాల సిద్ధి'

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు



శాల సిద్ధి లో బడుల సమగ్ర స్వరూపానికి సంబంధించిన వివరాలు నమోదు చేయడంతో పాటు పాఠశాలల అభివద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 31 బడుల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగింపు సమావేశంలో శిక్షణార్థులను ఉద్దేశించి డిఇఓ పాణి ని మాట్లాడారు. శాలసిద్ధిలో 46 ఉప అంశాలు ఏడు విభాగాల లో పూర్తి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. బడుల్లో వనరుల వినియోగం, బోధనాభ్యసన మదింపు, విద్యార్థుల ప్రగతి, వారి సాధన, పాఠశాల నాయకత్వం, సమ్మిళిత విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, గ్రంథాలయం వంటి పలు అంశాల వివరాలను నమోదు చేస్తారని, వీటితోపాటు అదనంగా 46 రకాల ఉప అంశాల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని, దీని ద్వారా జాతీయ స్థాయిలో పాఠశాలలకు సంబంధించిన విషయాలను ఒకే క్లిక్ తో తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీని ఆధారంగానే కేంద్ర మానవ వనరుల అభివద్ధి మంత్రిత్వ శాఖ బడుల్లో వసతుల కల్పన నిధుల మంజూరుకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. శాల సిద్ధి లో సరైన వివరాలు, పాఠశాల అవసరాలను బట్టి వివరాలు నమోదు చేయడం ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాలసిద్ధి కార్యక్రమంలో సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య రమాదేవి, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, రిసోర్స్ పర్సన్లు తిరుపతి, రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండండి ..మీ బాధ్యత మాది

ఐటీడీఏ పీవో అంకిత్, ఏఎస్పీ సంకీర్త్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



మీరు ధైర్యంగా ఉండండి మీ పూర్తి బాధ్యత మేము తీసుకుంటామని ఐటీడీఏపీఓ అంకిత్, ఏఎస్‌పి సంకీర్త్ వరద బాధితులకు పూర్తి భరోసా కల్పించారు. మండల కేంద్రం లోని పునరావాసం కేంద్రాలకు వచ్చిన శరణార్ధులకు మంగళవారం నిత్యావస సరుకులు, ఇతర సామాగ్రిని అందజేశారు. కొండాయి, మల్యాల, ఎలిశెట్టిపల్లి, దొడ్ల గ్రామాల్లో వరదలో నష్టపోయిన బాధితులకు మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో పంపిణీ చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన మాట విని ఇక్కడికి వచ్చినందుకు ప్రజలకు అధికారులు కతజ్ఞతలు చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము చూసుకుంటామని వారు అన్నారు. బాధితులకు ఒకటి బ్లాంకెట్, ఒకటి బెడ్‌షీట్లు, ఒకటి టవల్, రెండు చీరెలు, రెండు టీషర్టులు, రెండు లోయర్లు, రెండు ప్లేట్స్, రెండు గ్లాస్‌లు మొత్తం 120 కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఆర్‌డీఓ సత్యపాల్‌రెడ్డి, డీడీ పోచం, ఎస్ఓ రాజ్‌కుమార్, ఏటీడీఓ దేశిరాం, జేడీఎం కొండల్‌రావు పాల్గొన్నారు.

ఒడ్డెపల్లికి సీసీ రోడ్డు వేయాలి

జెడ్పి చైర్మన్లకు కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఒడ్డెరకాలనీలో సిసి రోడ్డు వేయాలని కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, మీరైనా పట్టించుకుని సిసి రోడ్డు వేయాలని కాలనీ వాసులు పేద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పి చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షినిలకు విన్నవించారు. కాలనీ నుంచి నిత్యం వేలాదిమంది రైతులు, గీతకార్మికులు, కూలీలు, ప్రజలు నడవటమే కాకుండా చిన్నఓదాల, గోపాలపురం గ్రామాలకు నిత్యం ప్రజలు, ద్విచక్ర వాహనదారులు వెళుతుంటారని చెప్పారు. సిసి రోడ్డు వేయకపోవడంతో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులకు గురివుతున్నట్టు వాపోయారు. ఇప్పటికైనా సిసిరోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలువురి మతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాజాద్దీన్, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి,కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య, మంథని మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పర్మిట్ రూమ్ వెట్టిచాకిరిపై విచారణ

సీసీ ఫుటేజ్ లను పరిశీలించిన అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి

నవతెలంగాణ - కాటారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగుల గూడెం వద్ద గల బ్రాండీ షాపులో కొద్ది నెలలుగా ఓ వ్యక్తి చేత వెట్టిచాకిరి చేయిస్తున్నట్టుగా వచ్చిన సమాచారం మేరకు జిల్లా కార్మిక శాఖ అధికారిని మంగళవారం విచారణ చేపట్టారు. కాటారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకన్న తో పాటు సంయుక్తంగా విచారణ జరిపారు. కాగా మంగళవారం సదరు వెట్టిచాకిరి చేయిస్తున్న వ్యక్తి కనిపించకపోవడం గమనార్హం. ఈ విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు అధికారులు పొంతన లేని సమాధానం చెప్పడం కొసమెరుపు. గత కొన్ని నెలలుగా తెలంగాణ రాష్ట్రేయేతరుడైన ఒక యువకుని చేత బ్రాండీ షాపులోని తాగిన సీసాలు, గ్లాసులను, తిని పారేసిన వస్తువులను ఎత్తి పారేయడానికి నిర్బంధంగా వెట్టి చాకిరీ చేయిస్తున్నట్టు గ్రామస్తులు సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాగా సదరు వ్యక్తి మతిస్థిమితం లేకపోయి ఉండవచ్చునని అధికారులు సమాధానం చెప్పడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్రాండీ షాపు యాజమాన్యం ఓ వ్యక్తిని నిర్బంధంగా వెట్టి చాకిరి చేయించుకోవడాన్ని, తప్పుదోవ పట్టించడానికి అధికారులు పరోక్షంగా సదరు వ్యక్తి మతిస్థిమితం లేదని చెప్పడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కరణ్ అనే వ్యక్తి కొన్ని నెలలుగా బ్రాండ్ షాపులో పనిచేస్తున్నప్పటికీ, చెప్పిన పని చేయడం తనకు భాష సమస్య ఉన్నప్పటికీ, విషయాన్ని అర్థం చేసుకోవడాన్ని గ్రామస్తులు వెల్లడించడం విశేషం.

గోదావరిపై కరకట్ట నిర్మాణం చేపట్టాలి

రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య వినతి

నవతెలంగాణ- ములుగు



మంగపేట మండలములో మంగపేట గ్రామములో గోదావరికి కరకట్ట లేనందున గోదావరి నది నుంచి ఒడ్డుపైకి వచ్చి రైతుల పొలాలు, మిరప నారు దిబ్బలను ముంచి నష్టపరచుతున్నదని, మంగపేట రైతులపై దయతలచి మట్టితో కరకట్ట నిర్మాణం చేయాలని జిల్లా రైతుబంధు అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్‌తో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వాడ నుండి పాతకట్ట అనుకొని 600 మీటర్లు,పెద్ద చర్చి నుండి పాతకట్ట వరకు 600 మీటర్లు మట్టితో కరకట్ట నిర్మాణం చేపట్టాలన్నారు.ఇట్టి కరకట్ట నిర్మాణం కొరకు సర్వే చేపించి నిధులు మంజూరు చేపించి రైతులను, ప్రజలను కాపాడాలని వారు కోరారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కాటారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓడిపిలవంచ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి భార్యను రోకలితో కొట్టి చంపిన హత్య కేసులో నిందతుడైన చిగురు గణేష్, అతని తల్లిని అరెస్టు చేసినట్లు కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై అభినవ్ తో పాటు ఆయన వివరాలను వెల్ల డించారు. కాటారం మండలం గారే పెల్లికి చెందిన సంధ్యను వివాహం చేసుకున్న చిగురు గణేష్ వరకట్నం కోసం నిత్యం వేధింపులకు గురి చేస్తున్న విషయంతో పాటు రోకలి బండతో బాది గత ఆదివారం హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు గణేష్ తల్లి కమలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారితోపాటు వారి ఆడపడుచుల ను కేసులను నిందితులను నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి న్యాయమే జరుగుతుంది : ఏడిఏ

నవతెలంగాణ-గోవిందరావుపేట



అకాల వర్షాలు వరదలకు దెబ్బతిన్న భూముల రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఏడిఏ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని అమతండాకర్లపల్లి లక్ష్మీపురం ముద్దుల గూడెం గ్రామాల్లో గుండ్ల వాగు పరి వాహక ప్రాంతంలో దెబ్బతిని కోతకు గురై ఇసుక మెటల్ వేసిన భూములను మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి తో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం నాట్లు వేసిన పొలాలు మరియు నాట్లు వేయబోయే పొలాలు కూడా వ్యవసాయానికి అక్కరకు రాకుండా పోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం తాము సర్వే ప్రారంభించినామని త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. రైతులకు న్యాయం జరిగేందుకు వ్యవసాయ శాఖ శక్తి వంచన లేకుండా కషి చేస్తుందని ప్రస్తుత వ్యవసాయంలో రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు సాగాలని సూచించారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం



తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్పాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్. మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నె రాధా, అమత, సమ్మయ్య లక్ష్మి సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు

గాలివాన బీభత్సవానికి కూలిన ఇల్లు

పలువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని నాచారం గ్రామంలోని ఎస్టీ నాయకపు వాడలో మంగళవారం సాయంత్రం గాలివాన బీభత్సవానికి తోకల శ్రీనివాస్, చెనువెని స్వప్న ఇండ్లు పాక్షికంగా ఇంటి రేకులు కూలిపోయాయి. దీంతో ఇంట్లో ఉన్న తోకల చంద్రకళ, చెనువెని స్వప్నలకు తీవ్రంగా గాయపడ్డారని స్థానికులు తెలిపారు.గాయపడినవారిని వైద్యం కోసం భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు. ఇండ్లు కూలిన వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాసిల్దార్ హనుమకొండకు బదిలీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం తాసిల్దార్ గాపనిచేస్తున్న మాధవిని మంగళవారం సాయంత్రం హనుమకొండ జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది. గత కొన్ని నెలలుగా పనిచేస్తున్న తాసిల్దారును ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బదిలీ చేసినట్టు సమాచారం.

హెూంగార్డులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తమను పర్మినెంట్ చేయాలని జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన హెూంగార్డు లు అందర్నీ పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి తొమ్మిదేండ్లుగా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని కానిస్టేబుల్స్‌తో సమానంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ నుండి లభించే జీవిత బీమా, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమీ లభించడం లేదన్నారు. హెూంగార్డులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించడంలో ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. హెూంగార్డులు శంకర్, మొగిలి, రాజేందర్, మల్లేష్, వెంకటేష్, కుమార్, సీతారాం ఉన్నారు.

మల్హర్‌రావు : హెూంగార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని జిల్లా హెూంగార్డులు భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి వినతిపత్రాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం తమను గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు మల్లేష్ యాదవ్, మొగిలి,తిరుపతి, మదునయ్య పాల్గొన్నారు.

దానా బస్తాలు వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి, వినీల దంపతుల కుమారుడు రుద్రాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా దాన బస్తాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పూర్ణచంద్రారెడ్డి వినీల దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

పోయిన సెల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-గణపురం

సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్న రెండు ఫోన్లను మంగళవారం ఎస్సై సాంబమూర్తి బాధితులకు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే పోయిన సెల్ ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా దొరక పట్టి బాధితులకు అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కుమారస్వామి. చేల్పూర్ గ్రామానికి చెందిన గణేష్. సెల్ ఫోన్లు 20 రోజుల క్రితం పోయాయి. దీంతో వాళ్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీవిద్య, సి ఈ ఐ ఆర్ ద్వారా పోయిన సెల్ ఫోన్‌లను పసికట్టి బాధితులకు అప్పగించింది. ఎస్సై సాంబమూర్తి మాట్లా డుతూ ప్రజలు సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని అందులో మన డీటెయిల్స్ ఐఎంఏ నెంబర్ అందులో పొం దుపర చాలన్నారు. ఎవరి సెల్ ఫోన్ పోయినా ఈజీగా దొరుకుతుందన్నారు. ప్రతి సెల్ ఫోన్ దారుడు ఈ లాగిన్‌కు అటాచ్ కావాలన్నారు.

రూ.లక్ష ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన జనార్ధన్‌కు వైద్యమై ఖర్చుల సహాయం కోసం మంజూరైన రూ.లక్ష విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సహాయకులు మంగళవారం అందజేశారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబును, ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు చొరవతో ఎల్‌ఓసీ వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కుదురుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని కుదురుపల్లి గ్రామపంచాయతీలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణపై గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు. వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన 42 మందిని పరిక్షించి, ఇద్దరు జ్వరపీడుతుల రక్త నమూనాలను సేకరించి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి మందులు పంపిణి చేశారు. డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కోట లక్ష్మి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్ మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి



నవతెలంగాణ-చెన్నారావుపేట

తల్లి ప్రసవం జరిగిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాలతో రోదనిరోధశక్తి పెరుగుతుందని పాపయ్యపేట సర్పంచ్ లక్ష్మి, ఎసిడిపిఓ విద్య, సూపర్వైజర్ మంజుల అన్నారు. నర్సంపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం మండల కేంద్రంలోని తిమ్మ రాయని పహాడ్, పాపయ్యపేట అంగన్‌వాడి సెంటర్లలో అన్నప్రాస,అక్షరా భ్యా సం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏసిడిపిఓ, సర్పంచ్‌లు తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ, తప్పనిసరిగా 6 నెలల వరకు కేవలం తల్లి పా లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పుష్ప, కవిత, ఇందిరా, సుజాత, సుగుణ, ఆశ, సాలమ్మ, తల్లులుతదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు పారదర్శకతతో విధులు నిర్వహించాలి : పెద్ది

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పారదర్శకతతో తమ విధులు నిర్వర్తించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కార్యాలయంలోని రికార్డులను, అధికారుల హాజరు పట్టిని పరిశీలించారు. మండలంలో హరితహారం నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అవసరనిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. వీరి వెంట జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ రుణాల కోసం దరాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్థిక సహాయ పథకం కింద లక్ష రూపాయలు రుణంతో 100% సబ్సిడీ ఏదైనా ఒక యూనిట్ నెలకొల్పుకొనుటకు ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం 2023-24 లో లక్ష రూపాయల రుణం పొందడానికి అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కోరారు. ఆన్లైన్ వెబ్ పోర్టల్ https:// tsobmms.cgg.gov.inలో దరఖాస్తు చేసుకొని అవసరమైన ధ్రువపత్రాలు కాపీలను వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమం కార్యాలయంలో ఈనెల 16వ తారీకు లోపు సమర్పించవలెను. జులై 31 నుండి ఆగస్టు 14 2023 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుదారుడు క్రైస్తవ, ముస్లిం కమ్యూనిటీకి చెందిన వారై ఉండాలి వయసు 21-55 ఏళ్ల లోపు ఉండాలి. మీసేవ నుండి మీసేవ నుండి తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు స్థానిక తహసీల్దార్ బిసిసి సర్టిఫికెట్ ముస్లిం ఫాదర్ ఇచ్చిన సర్టిఫికెట్ పొందుపరచాలి. దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డ్ కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రుణం సౌకర్యం కల్పిస్తారు. పాస్పోర్ట్ సైజ్ ఫోటో అందజేయాలి. వివరాలకై 7993357106,9550560175 నంబర్లను సంప్రదించాలని ముస్లిం మైనారిటీ జిల్లా అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి

జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బుస్సా మల్లేశం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లోని సుమారు రూ.200ల కోట్ల మత్స్య సంపద వరదలో కొట్టుకు పోయిందని, ఈక్రమంలో మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బుస్సా మల్లేశం కోరారు. హనుమకొండ కాకతీయకాలనీలోని మత్స్య సహకార సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 860 మత్స్యకారుల సొసైటీలు, 100 మహిళా సొసైటీల ఆధ్వర్యంలో 36 రిజర్వాయర్లు, 5వేల పైచిలుకు చెరువుల్లో చేపల పెంపకం, అమ్మ కాలు సాగుతున్నాయని వివరించారు. చెరువులే ఆధారంగా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులకు భారీవర్షాలు నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమావేశం లో హనుమకొండ, మడికొండ మత్స్య సొసైటీల అధ్యక్షులు పులి రజనీకాంత్, దువ్వ నవీన్, సంఘం మాజీ డైరెక్టర్ నీరటి సదానందం పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే వ్యాధి నిరోధ శక్తి పెంపు

నవతెలంగాణ-శాయంపేట



బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను త్రాగించ డం వల్ల పుట్టిన బిడ్డకు జీవిత కాలం వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే.అనిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఈ నెల 1 నుండి 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీలు, తల్లులు, కిశోర బాలికలకు తల్లిపాల విశిష్టత గురించి, తల్లిపాల ద్వారా బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఆమె అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే నీరు, డబ్బా పాలు తాగించవద్దని సూచించారు. తల్లిపాలలోనే బిడ్డకు కావలసిన పౌష్టికాహారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోత్స్న, కవిత, రత్నమాల, శ్వేత, పుష్ప, అరుణ, రమ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి


నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలో అనుమతిలేని పాఠశాలలు కొనసాగు తున్నప్ప టికీ వాటిని మూసివేయడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దీనిని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాస్,టి.సుదర్శనంతీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారు మాట్లాడుతూ చాలాసార్లు విద్యాధికారులకు మౌఖిక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ అనుమతి లేని పాఠశాలలను మూసివేయడంలో విద్యాధికారులు అలసత్వం చూపిస్తున్నారని,ఇది సరియైన విధానం కాదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ భావిస్తున్నది. ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ లో శ్రీ చైతన్యహైస్కూల్ అనుమతి లేకుండా సంవత్సరాలుగా 1నుండి వచ్చి10 తరగతుల వరకు నడుపుతున్నప్పటికీ విద్యాధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరించడాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నది.వెంటనే అనుమతులేని పాఠశాలలను మూసివేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నది. లేనిచోప్రత్యక్షఆందోళన చేపడతామని అధ్యక్షులు కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి.సుదర్శనం, డిటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ నుంచి తెలిపారు.

రేషన్ డీలర్స్ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన మండలం కమిటీనీమంగళ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. రేషన్‌డీలర్ల సంక్షేమసంఘం మండల అధ్యక్షుడుగా చెన్న శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గా కస్తూరి సదానందం, కోశాధికారిగా గడ్డం జీవరత్నం, ముఖ్య సలహాదారుగా సిలివేరు కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా పాము నర్సయ్య, బిర్రు కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా ఎర్ర శ్రవణ్, కార్యవర్గ సభ్యులుగా భూక్యా వర్జన్, తుమ్మల శోభారాణి, కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షులు దారావత్ మోహన్‌నాయక్, జిల్లా నాయకులు దామోదర్, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు మరియు మండలలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్స్ దితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని వర్ధన్నపేట ఎస్ఐ ముసలయ్య విద్యార్థులకు సూచించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని హుస్కోస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్ డైసీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఏఎస్ఐ ముసలయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెడుతూ చదువులతో పాటు గా క్రీడలలో సైతం ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు తమలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని అన్నారు. లీడర్షిప్‌కు ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు బ్యాడ్జీలను ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బుచ్చిరాజు , పాఠశాల అడ్మినిస్ట్రేటర్‌సిస్టర్ జెనీఫర్, సిస్టర్ వలస ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యనందించాలి : కలెక్టర్ ప్రావీణ్య

నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం

నవతెలంగాణ-దుగ్గొండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నదని అందుకు అనుగుణంగా విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉపాధ్యాయులను, సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అడవి రంగాపురం ప్రభుత్వపాఠశాల, వన నర్సరీ, చెరువులను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్డీవో కృష్ణవేణి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా పరిమాణం పెంచడంకోసం,మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడం కోసం మనఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. నాణ్యమైన ఆంగ్ల విద్యాబోధన జరుగుతున్న నేపథ్యంలో కార్పొరేట్ విద్య అందుతున్నదని అందుకుగాను పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.నర్సరీ నిర్వహణ సరైన , మొక్కల పెంపకంలో లోపాలు ఉన్నాయని అందుకు సంబంధించిన పంచాయితీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో పారిశుధ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులుసోకే అవకాశం ఉన్నందున అధికారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్ కుమార్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు, పిఆర్ అధికారులు వెంకటేశ్వర్లు, ఎంఈఓ సత్యనారాయణ,ఎంపిఓ శ్రీధర్‌గౌడ్, సర్పంచ్ కొండం ఒమాదేవి, విజేందర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పంటలకు ఎకరాకు రూ.20వేల పరిహారం చెల్లించాలి

రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



నవతెలంగాణ-హన్మకొండ

భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం జిల్లా తతీయ మహాసభ హనుమకొండ బాల సముద్రంలో జిల్లా కార్యాలయంలో కొంగల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన లక్షలాది ఎకరాలను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని, దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో నూతనంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఇతర ఆస్తులు నష్టపోయిన వాటిని కూడా పరిగణలోకి తీసుకొని పరిహారం ఇచ్చి రైతాంగాన్ని, నిరుపేద ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలైన మద్దతు ధరలపై గ్యారెంటీ చట్టం చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని, రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించాలని అన్నారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, ఒకేసారి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 11న సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

సుదీర్ఘకాలం కొనసాగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా ఈ దేశ రైతాంగానికి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరిగి ఎన్నికల్లో గెలవటానికి సంబంధించిన వ్యూహాలను రూపొందించుకో వటంలో నిమగ్నమయ్యారని, రాష్ట్రంలో, మత విద్వేషాలను పెంచి ప్రజల మధ్య విభజనను సృష్టించి అనాగరిక, ఆటవిక చర్యలకు ఊతం ఇస్తున్నారని అన్నారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని, బిజెపి పార్టీని ఓడించటం ద్వారానే రైతులకు రక్షణ కలుగుతుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార సులను అమలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులు అప్పుల పాలై జీవనం కొనసాగించలేకపోతున్నారని పశ్య పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు11న హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయుటకు అధిక సంఖ్యలో రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

అనంతరం హనుమకొండ జిల్లా రైతు సంఘం కమిటీని మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా జూలియస్ సీజర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొట్టేముక్కుల మనోహర్ రావు, ఉపాధ్యక్షులుగా కంచర్ల సదానందం, ఈసంపల్లి శంకర్, మార్పు కృష్ణారెడ్డి, అటుకుల ప్రభాకర్ రెడ్డి, ఎస్కే యాస్మిన్, ప్రధాన కార్యదర్శిగా కొంగల రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులుగా మునగాల ఐలయ్య, అంబి సాంబయ్య, మడ్డి రాజారాం, నాలుక నరసయ్య, కోశాధికారిగా వజ్రాల అరుణతోపాటు మరో 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి,ఊట్కూరు రాములు, మెట్టు శ్యామ్‌సుందర్‌రెడ్డి,లక్ష్మణ్, ఓదెలు, మునగాల బిక్షపతి, కొట్టెపాక రవి, రెంటాల దేవా తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నవరత్నం హరికిషన్ సింగ్ సుర్జీత్

సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ

కమ్యూనిస్ట్ నవరత్నాలలో ఒకరు కామ్రేడ్ హరికిషన్ సింగ్ సుర్జీత్ అని హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ అన్నారు. మంగళవారం 31వ డివిజన్, ఎమ్మార్ భవన్లో ఆయన 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసి, లాఠీల దెబ్బలు, బుల్లెట్ల మోతల మధ్య బ్రిటిష్ జెండాను తొలిగించి.. జాతీయ జెండాను ఎగరేసిన ధీరుడు హరికిషన్ సింగ్ సుర్జీత్ అని కొనియాడారు.

సీపీఎం అఖిల భారత కార్యదర్శి గా...

తన సామాన్య జీవితన్ని ప్రజలకు అంకితం చేసిన మంచి కమ్యూనిస్ట్ అన్నారు. సిపిఐ(యం) అగ్ర నాయకులు కామ్రేడ్ హరికిషన్‌సింగ్ సూర్జిత్ పార్టీని ఏర్పాటు చేయటంలో ముఖ్యపాత్ర పోషించిన నవరత్నాలలో ఒకరు. హరికిషన్ సింగ్ సూర్జిత్ ఏడున్నర దశాబ్దాల రాజకీయ జీవితం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలతో ప్రారంభమైంది. భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత కిసాన్ సభలకు జాతీయ నాయకునిగా గుర్తింపు పొందటానికి ముందు పంజాబ్‌లో కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభల నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించారన్నారు. భగత్‌సింగ్ అమరత్వంతో ఉత్తేజం పొంది సూర్జిత్ తన విప్లవ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1932 మార్చిలో 16ఏళ్ల వయస్సులో హెూషియార్‌పూర్ జిల్లా కోర్టుపై మూడురంగుల జండాను ఎగురవేశారన్నారు.



కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, రైతాంగ ఉద్యమాన్ని అభివద్ధి చేయటంలో ఆయనకున్న అనుభవంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఎక్కడ అతివాద పెడపోకడలు వ్యక్తమైనా వాటికి వ్యతిరేకంగా పోరాడేవారన్నారు. ఆయన ఎర్రజెండా కు చేసిన ఎనలేని సేవాలందించారన్నారు. కాబట్టి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, మాచర్ల సతీష్, రమేష్, ప్రేమలత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వరదముంపు బాధితులకు అండగా ఉంటాం

ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రామానికి10 క్వింటల్లా బియ్యంతో పాటు దుప్పట్లను అందజేయడం జరిగిందని ఎబీఎస్ఎఫ్ నేత మందనరేష్ అన్నారు. మోరంచపల్లి బాధితులకు ఏమి చేసినా తక్కువనేగ్రామ ప్రజలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉండాలని రాజకీయాలకతీతంగా మోరంచపల్లి గ్రామ ప్రజలను అందురూ ఆదుకోవాలని కోరారు. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామాన్ని గండ్ర దంపతులు దత్తత తీసుకొని ఎలక్షన్స్ ముందే గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు. గండ్ర దంపతులకు నియోజకవర్గం మీద ప్రేమ ఉంటే మొదటగా మోరాంచ గ్రామం నుండే అభివద్ధిని మొదలు పెట్టాలన్నారు. గండ్ర దంపతుల తక్షణమే స్పందించక పోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తాము అని హెచ్చరించారు. కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, సేవ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు అందరూ గ్రామానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగుల పవన్, కళ్యాణ్, చెల్పూరి శ్రీకాంత్, కొంరాజ్ ప్రశాంత్, రజిని, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జిల్లా మొరంచపల్లిలో వరద బాధితులకు మం గళవారం వివోఏ ముక్క అరుణాదేవికృష్ణమూర్తి దంపతులు బియ్యము, నిత్యవస ర సరుకులు, బట్టలను పంపిణీ చేశారు. డిఆర్‌డిఓ పిడి శ్రీనివాస కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల వీఓఏ ల సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి రెండు బెడ్ షీట్లు,లుంగి, టవల్, చీర, రెండు ప్లేట్లు, రెండు గ్లాసులు, దుప్పటి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీధర్ రెడ్డి, వీఓఏలు విజయ, ప్రభాకర్, నిర్మల, రాజేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూ పి ఎస్ సి, సీ సాట్ 2023 పరీక్ష కోసం 2023-2024 విద్యా సంవత్సరంలో (100) మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు ,అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్ల కేటాయించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందన్నారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2024) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా తేది జూన్26నుంచి ఆన్‌లైన్ www.cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి, దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్టు 13, స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష తేది. 20న ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 12 గంటల జిల్లా కేంద్రం లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి, హనుమకొండ తెలియజేసినారు. ఇతర వివరములకు ఆన్‌లైన్ www.cet.cgg. gov.in /tmreis ఫోన్ నెం. 040-23236112 ను సంప్రదించగలన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఉన్నత అధికారుల ఆదే శాను సారం గూడెప్పాడ్ సెంటర్‌లోని బెల్ట్‌షాపులపై దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం గూడెప్పాడ్ క్రాస్‌రోడ్డువద్ద ఎండీ బాబుమియా (చిరు) హెూటల్, గుండెబోయిన బిక్షపతి మద్యం అమ్మకాలు జరుపుతున్నారని పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్టు షాపులపై దాడి చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. ఎండి బాబుమియా వద్ద రూ.2250,గుండెబోయిన బిక్షపతి రూ. 2080 విలువగల మద్యం బాటిళ్లను రెండు షాపులలో స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.పోలీస్ సిబ్బంది రాజు, గుండాల కట్టమల్లు ఉన్నారు.

ప్రజలకు అండగా బహుజన సమాజ్ పార్టీ

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు బహుజన సమాజ్‌వాదీ పార్టీ ఎల్లవేళలాఅందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో పాలుపంచుకోవడం జరుగుతుందని బిఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ అన్నారు. మంగళవారం అయినవోలు మండలంలోని కక్కిరాలపల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ అకాలమరణం చెందిన కంజర్ల యమున పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు కోల్పోయి దిక్కు తోచని పరిస్థితులలో ఉన్న వారి ఇద్దరు కుమార్తెలను, ఒక కుమారుడిని అక్కున చేర్చుకొని వారికి అండగా ఉంటామని వారిని ఓదార్చి, వారికి ధైర్యం చెపుతూ చదువు విషయాలలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్వాది పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఎస్పీ అక్కడ అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చాతల్ల వేణుగోపాల్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిల్లా రమేష్ బాబు, ఎస్ ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మనోజ్ మారపల్లి, మంద వినోద్ కుమార్, శ్రీకాంత్, సుమన్, వినయ్, ప్రవీణ్, రాజు, అశోక్ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-శాయంపేట



స్వచ్ఛసర్వేక్షన్ టీం కేంద్ర బృందం సోమవారం శాయంపేట గ్రామంలో పర్యటించగా న్యూస్ కవరేజీకి వెళ్ళిన నలుగురు జర్నలిస్టుల పట్ల ఎంపీఓ రంజిత్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎంపీఓ వైఖరిని నిరసిస్తూ మంగళవారం మండల జర్నలిస్టులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఎంపీఓ రంజిత్‌ను సస్పెండ్ చేయాలనినినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి జర్నలిస్టులను తన చాంబర్లోకి పిలిపించుకుని మాట్లాడారు. ఎంపీఓ రంజిత్ కుమార్ మంగళవారం సెలవులో ఉన్నప్పటికీ తన ఛాంబర్‌లోకి పిలిపించుకొని జర్నలిస్టులతో కలిసి చర్చలు జరిపారు. చివరకు ఎంపీఓ రంజిత్ క్షమాపణ చెప్పడంతో గొడవసద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్‌లో జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సర్వే

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని అగ్రం పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం సభ్యులు మంగళవారం సర్వే నిర్వహించారు. అగ్రంపహాడ్ గ్రామంలో మ రుగుదొడ్ల సౌకర్యాలు, వ్యక్తిగ త ఇంకుడు గుంతలు, చేతులు శుభ్ర పరుచుకునే విధానం,సామూహిక ఇంకుడుగుంతలు ఉన్నాయా లేదా వినియోగిస్తున్న విధానం ఎప్పుడు నిర్మించారు వంటి అంశాలను పరిశీలించారు. తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడీ, గ్రామ పంచాయితీ,పాఠశాలల్లో మరుగుదొడ్ల వసతినితనిఖీ చేశారు. సెగ్రిగేషన్‌షెడ్, రిజిస్టర్లు, చెత్త సేకరణ,విభజన తీరును గమనించారు.ప్రజల్లో అవగాహన కలిగించేందుకు రాయించిన తొమ్మిదిరకాల వాల్‌పెయింటింగ్ లను బందం సభ్యులు పరిశీలించారు. ఈ సర్వేలో జిల్లా డిఆర్డీఓ ఆకవరంల్ శ్రీనివాస్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి,సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు,టీం లీడర్ ప్రవలిక, ఈసి శ్రీధర్ రెడ్డి,ఈసీ రాము, కార్యదర్శి బుచ్చిరెడ్డి, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరాలి

ట్రైయినీ ఐపీఎస్ అంకిత్‌కుమార్ శార్వాంకర్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలో గల ఆల్టిట్యూడ్ పాఠశాలలో మంగళ వారం హరిత హార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శిక్షణలో ఉన్న ఐపిఎస్ అంకిత్ కుమార్ శార్వాంకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల చేత ఇంటి వద్ద ఆరుమొక్కలను నాటించాలని కోరారు. పర్యావరణాన్ని రక్షించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్,పిఈటి తిరుపతి,ఆశాబేగం,ఉషారాణి,ఫిజిక్స్ కార్తిక్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-నెక్కొండ

నిరవధిక సమ్మె 27వ రోజుకు చేరింది. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెలో వినూత్నంగా ఆడవాళ్లతో కబడ్డి ఆటతో నిరసన తెలి తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ గ్రా మపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు మా సమస్యలను పట్టించుకోవట్లేదని.రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలిసేలా ఆడవాళ్ళతో కబడ్డీ ఆడిపించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలి సఫాయి కార్మికులే నిజమైన దేవుళ్ళని దండం పెట్టిన సీఎం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్టుగా వివరిస్తుందని గ్రామంలో పరిశుభ్రత పనులు మంచినీటి సరఫరా డంపింగ్ యార్డు నిర్వహణ విలేజ్ పార్క్ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో రికార్డు నిర్వహణలో ఎన్నికల విధుల్లో అనేక కార్యక్రమంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సశ్య శ్యామలంగా డెంగు మలేరియా మరణాలు లేకుండా కరోనా సమయంలో విపత్కర పరిస్థితిల్లో సేవలు అందించిన గ్రామపంచాయతీ కార్మికులను విస్మరించడం ఇంతవరకు సమాజాసం అని రాష్ట్ర ప్రభుత్వం అన్ని తరగతుల ఉద్యోగాలకు 11వ పిఆర్సి ప్రకారం 30శాతం వేతనాలు పెంచి గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను కేవలం వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపుకుందని గ్రామంలో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 వరకు పనిగంటలు లేకుండా పనులు చేస్తున్నారు.

రాష్ట్రంలో ఎక్కువ శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగులు పట్ల వివక్షత చూపుతూ వేతనాలుపెంచడం లేదని దక్షిణమే రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనం రూ.19500 అమలు చేయాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి 15600 ఎలక్ట్రిషన్లకు 19500 ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇదునూరి సాయిలు వీరస్వామి, శ్రీనివాస్, పాషా, గజ్జల శివరాజు, సతీష్, కృష్ణరామ్, రాంనర్సమ్మ, సవితకళ ,ఉపేంద్ర, ఏకలక్ష్మి, నాగమ్మ, లచ్చుమ్మ సుజాత, రమ, స్వరూప పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



నవతెలంగాణ-దెస్క్

మండల పరిధిలోని చిన్నవంగర గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పలు రికార్డులు, తరగతుల నిర్వహణ, విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరు, పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న పారిశుధ్యం, త్రాగు నీరు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ..ఉపాధ్యాయులంతా పాఠశాల సమయంలో పాఠశాలలోనే తప్పక విధినిర్వహణలో ఉండాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గంగారపు స్రవంతి, సీఆర్పీలు రంగన్న, సంతోష్, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-నరసింహుల పేట

మండల కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు భాగంగా అవగాహన కల్పించి ఎంపీటీవో కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలని స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోములాల్. ఉప సర్పంచ్ కర్ల నాగన్న. అంగన్వాడి టీచర్స్. లలిత. సుహాసిని. శ్రావణి. సరోజన. విమల. వెలుగు సిఏలు. గ్రామ సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ-నరసింహుల పేట(కురివి)

గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన సీపీఎం మండల బాధ్యులు నల్లపు సుధాకర్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 27 రోజు భాగంగా రైతు సంఘం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్ సంఘీభావం తెలిపారు అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పని ఎంతో కష్టమని వారు తప్ప వేరే వారు చేయలేరు ఆ పని వారికే సాధ్యమని చెప్పుకొచ్చారు మన గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తున్న కార్మికులకు ప్రతి ఒక్కరూ గొప్పవారు ఎందుకంటే చెత్తల కుప్పలు గాని మరి డ్రైనేజీ వాసన గాని ఇలాంటి వస్తేనే ఆ మన దూరం నుంచి వెళ్తారు కానీ గ్రామపంచాయతీ కార్మికులు వాటన్నిటిని భరిస్తూ మనందరి కోసం పనిచేస్తున్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వారి సేవలను గుర్తించకుండా వారిని ఇలాంటి ఇబ్బంది పాలు చేయడం కరెక్టు కాదని సూచిస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం వాళ్లకు 19500 ఇవ్వాలని కోరుతూ మిగతా న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని వారి సమ్మె విరిమింపచేసేలా చూడగలరు ఇందులో భాగంగా గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు మంజూరల్లి టి రామచంద్రయ్య జీ రమేష్ ఉపేంద్ర చారి లచ్చయ్య సొందు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లను ప్రారంభించకపోవడం విద్యా వ్యవస్థకు మాయని మచ్చ

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు

నవతెలంగాణ-మహబూబాబాద్




జిల్లాలో ఉన్న మోడల్ స్కూల్ హస్టళ్లను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసి డిమాండ్ చేశారు.. మంగళవారం ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో నేరడ మోడల్ స్కూల్ హస్టల్ ముందు ,విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... రాష్ట్రంలో చాలా జిల్లాలలో మోడల్ స్కూల్ హస్టల్లు ప్రారంభమైన, మహ-బాద్ జిల్లా లో ప్రారంభించకపోవడం ఏంటని ప్రశ్నించారు...విద్యార్థులు రెండు నెలలుగా ఆటోల పైన ,సైకిల్ పైన వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు అన అన్నారు.. విద్యా శాఖ అధికారులు పని తనానికి ఇదే నిదర్శనం అని ఎద్దేవా చేశారు..డీఈవో మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు..జిల్లా లో విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు..విద్యార్థుల సమస్యలు పరిష్కరించే నాదుడే లేడు అని అన్నారు...తక్షణమే జిల్లా లోని మోడల్ స్కూల్ హస్టల్లను ప్రారంభించకపోతే విద్యార్థులందరితో కలుపుకోని ,కలెక్టర్ కార్యలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొలిపాక వీరెందర్,నాయకులు మనోజ్,నవీన్,ప్రణయ్,వినయ్, యాకుబ్ పాల్గొన్నారు.

రోజు కూలి రూ.600 ఇవ్వాలి

ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించాలి

నవతెలంగాణ - దెస్క్



ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలను కలిసి సాధక బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి పెరిగిన ధరలకు అనుగుణంగా కనిస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలి అని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని సవరించలేదు అని అన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా తక్షణమే సమీక్షించి కనీస వేతనాలు అమలయేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వ్యవసాయ కార్మికుల పేర్లను గ్రామపంచాయతీలో రిజిస్టర్ చేయాలని, స్త్రీ పురుషులకు సమాన వేతనం అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళలకు ప్రసూతి అలవెన్స్ ఆరు నెలలు చెల్లించాలని, సామాజిక వివక్షతను అరికట్టాలని కార్మికులకు కూలి బందు, కూలి బీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పిల్లి నర్సయ్య, మల్లయ్య, లచ్చుమ్మ, భద్రమ్మ బుచ్చి మల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

అధిక వర్షాల కారణంగా

పంటలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయని ఈ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు మిగిలిన పంటలు పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు అన్నారు. మండలంలోని సత్యనారాయణ పురం గ్రామంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సోమవారం రైతులతో కలిసి వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంలో రామారావు మాట్లాడుతూ అధిక వర్షాల వలన వరి నాడుమలలో వచ్చే తెగుళ్ళు, సూక్ష్మ లోపాల నివారణకు 19:19:19 లేదా మల్టీ కే 10జిఆర్ మరియు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.నాట్లు వేసే ముందు చివరి దుక్కులలో 20 కేజీల జింకు సల్ఫేట్ ను కాంప్లెక్స్ ఎరువు లలో కలపకుండా విడిగా ఇసుకలో కలుపుకుని వేసుకోవడం ద్వారా జింకు లోపాన్ని నివారించవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్శనలో ఎఇవో రాజశేఖర్,రైతులు ఉన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ అధ్వర్యం లో ఆగస్టు 1వ. తేది పురస్కరించుకొని తెలంగాణ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా చౌరస్తా లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షునిగా బత్తుల రమేష్, ఉపాధ్యక్షులుగా మంచాల.వేణు,ప్రధాన కార్యదర్శిగాసమ్మెట. రమేష్,కోశాధికారిగా మొగలగాని. మధు, సహాయ కార్యదర్శిగా తేలిక. ఉమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బత్తుల రమేష్ మాట్లాడుతూ తమ సమస్యలను ఐక్యంగా పోరాడి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని సురేష్, ముఖ్య సలహాదారులుగా అంజద్, కొండబత్తిని రమేష్, రామకష్ట, యాకయ్య, ఆటో యూనియన్ సభ్యులుబాల్యాం శ్రీను, నీలం వీరన్న,సుధాకర్, దూరు భాష, ఎల్లావులు శేఖర్, రేఖ కిషోర్, సంతోష్, శ్రీ పాల్, పాషా, ఉపేందర్, రవి,సాగర్, సాయిలు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి సోపానం

ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రగతి చక్రాల ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయడం ద్వారా ఆర్టీసీ అభివద్ధికి సోపానంగా మారుతుందని ఎమ్మెల్యే బానోతు శంకరా నాయక్ అన్నారు. టీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గాను మంగళవారం మహబూబాబాద్ లో ఆర్టీసీ డిపో ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులు ఎమ్మెల్యే బాను శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు ఇకనుండి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారతారని వారికి ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే అన్ని సౌకర్యాలు వర్తిస్తాయని అన్నారు నష్టాల్లో ఉన్న ఆర్టీసీని అభివద్ధి పథంలో లాభాల్లోకి నడిపించడానికి అవకాశం మార్గం సుగమనం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ జెడ్పిటిసి ప్రియాంక , మార్నేని వెంకన్న , గద్దె రవి గ, యాళ్ల మురళీధర్ రెడ్డి , గోగుల రాజు , కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న , జన్ను మహేందర్ , శరత్ , శివకుమార్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హార్టికల్చర్ కాలేజీ విద్యార్థులకు వరం

మహబూబాబాద్ లోని మల్యాల గ్రామంలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత విద్యార్థులకు వరం అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు ప్రభుత్వం హార్టికల్చర్ కళాశాలకు మంజూరు ఇచ్చినందుకు గాను మంగళవారం



మానుకోటలో నెహ్రూ సెంటర్లో కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఏర్పాటు ద్వారా నీళ్ల నిధులు ఉద్యోగాలు వస్తాయని కలలుగన్న విద్యార్థులకు ఆశలు నెరవేరుతున్నాయని అన్నారు మల్యాల కేంద్రంగా కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత గిరిజన వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి అన్నారు అగ్రికల్చర్ విద్యను అందించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బాలయ్య రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , ప్రియాంక , మార్నేని వెంకన్న , గద్దె రవి , యాళ్ల మురళీధర్ రెడ్డి , గోగుల రాజు , కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానుకోట పై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని రంగాల వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ ప్రాంత భివద్ధి పై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా దష్టి కేంద్రీకరించారని ఎమ్మెల్సీ టి. రవీందర్రావు అన్నారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావులి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదష్టి ఉన్న నాయకుడు అని,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు అధికారులను,మొత్తం ప్రజాప్రతినిధులను ప్రజా క్షేత్రంలో ఉంచి అందించిన సహాయసహకారాలు అపూర్వమని ప్రజలే చెప్తున్నారని,వెంటనే నిన్నటి కేబినెట్ సమావేశంలో భారీ వర్షంతో నష్టపోయిన ప్రజలకు సహాయం కోసం ఐదు వందల కోట్లు విడుదల చేయడం అభినందనీయం అన్నారు. ప్రత్యేకంగా మహబూబాబాద్ జిల్లా అభివద్ధికి కంకణం కట్టుకొని జిల్లా ఇవ్వడం దగ్గర నుండీ మెడికల్ కళాశాల ఇప్పుడులి లిహార్టికల్చర్ డిగ్రీ కళాశాలలి ,త్వరలో ఇంజనీరింగ్ కాలేజ్ నిర్మాణం జరుపు కొనున్నామని,ఇలాంటి భాధ్యతాయుతమైన కార్యాచరణ,అభివద్ధి కాంక్షికుడు అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు,కేబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా బీఆరెస్ పార్టీ తరపున,ప్రజల తరపున ధన్యవాదాలు,అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.



అవాకులు చేవాకులు పేల్చే ప్రతిపక్ష పార్టీల నేతలను ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని తాము చేస్తున్న అభివద్ధి,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలను క్షున్నంగా పరిశీలించి చూసి ముఖ్యమంత్రి కేసీ ఆర్ గురించి,భారతీయ రాష్ట్ర సమితి పార్టీ గురించి మాట్లాడాలని ఎది పడితే అది మాట్లాడి కేసీఆర్ పైన, వారి కుటుంబంపైన బురదజల్లేలా వ్యాఖ్యలు చేస్తే చూస్తూ వూరుకొం అని,అన్నీ ప్రజలు గమనిస్తున్నారు జాగ్రత్త,గుణపాఠం వాళ్ళే చెప్తారని అన్నారు. కార్యక్రమంలో వేణు, హరిసింగ్,విజయమ్మ, కన్నా, వెంకన్న శ్రీను పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయం

ఆర్టీసీ డిపో మేనేజర్ పరిమళ

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయమని, సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు.ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడానికి హర్షిస్తూ ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి మంగళవారం డివిజన్ కేంద్రంలోని డిపోలో సంబరాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా డిఎం మాట్లాడారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో ప్రతి ఐదు సంవత్సరాలకోసారి వీరికి కూడా పీఆర్సీ అమలు కానుందని, ప్రభుత్వ బెనిఫిట్స్ కూడా అందనున్నాయన్నారు. ఆర్టీసీని సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులతో పాటు ఆర్టీసీ రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. కొత్త బస్సుల ఏర్పాటు, డిపోలో సౌకర్యాల కల్పన తదితర నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ...2011లో సకల జనుల సమ్మె సమయంలో ఇచ్చిన హామీ, తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్రను గుర్తించి సీఎం కేసీఆర్ పెద్దమనసుతో మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం మరిచిపోలేమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడినంకనే మాకు న్యాయం



జరిగిందని, ప్రభుత్వ శాఖలకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన కేసీఆర్ మా కష్టాన్ని గుర్తించి 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాడన్నారు. అంతకు ముందు వరకు మా బతుకులు దుర్భరంగా ఉండేవని, ఇప్పుడు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల మాకు చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. 2019లో మేం సమ్మెకు వెళ్లినప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నదే మా ప్రధాన డిమాండ్ ఉండేదని, అప్పుడే సీఎం కేసీఆర్ మాకు సూచన ప్రాయంగా హామీ ఇచ్చాడన్నారు. ఆ హామీని నిలబెట్టుకున్నడన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎస్టిఐ రజిత రెడ్డి,ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, సమ్మద్, తిరుమల్ రావు, ఆర్ఎస్ కుమార్, ఎస్ విఎం చారి, నారాయణ, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల కార్మికులకు పెద్దపీట వేస్తున్న కేసీఆర్ సర్కార్

ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

మున్సిపల్ చైర్మన్, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని రంగాల కార్మికులకు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్, తొర్రూరు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలో రక్షణ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ఎండైనా, వానైనా లెక్కచేయకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల సేవ వెలకట్టలేనిదని అన్నారు. అన్ని రంగాల కార్మికులకు చేయితనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని.. ప్రత్యేకంగా ఎవరి కాళ్లపై వాళ్ళ నిలబడేలా గతంలో ఆటోలు కొనుక్కోవడం కోసం కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి కెసిఆర్



ప్రభుత్వం ప్రోత్సహించిందని అన్నారు. ప్రస్తుతం దళితులకు దళిత బంధు, కులవత్తిదారులకు ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, తొర్రూరు లోకల్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మంగళపల్లి ప్రసాద్, సభ్యులు యాకూ నాయక్, పల్లె సోమయ్య, నాగరాజు, గారె యాకయ్య, చిలుక మల్లేష్, రాజు, బందు యాకయ్య, భానోతు శ్రీను, వెంకటేశ్వర్లు, పత్తేపురం శ్రీను, తదితరులు, తొర్రూరు మండల ఆటో యూనియన్ కార్యదర్శి కొండ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఉన్న అర్హులైన నిరుపేద దళితులందరికీ దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం లికెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యనమల కిరణ్ దుడ్డేల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి . ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మానుకోట లిశాసనసభ్యులు శంకర్ నాయక్ కు వినతిలి పత్రం సమర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దళితులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు అవుతున్న క్రమంలో ముఖ్యమంత్రి దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చారని ఈ పథకాలు సరిగ్గా అమలు జరిగితే జిల్లాలో ఉన్న దళితులందరూ ఆర్థికంగా అభివద్ధి చెంది ఆత్మగౌరవ తో బతకడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో లక్షకు పై చిలుకు ఎస్సీ జనాభా ఉందని రాష్ట్రంలోనే అతి తక్కువ జనాభా ఉన్న జిల్లా మానుకోట అని అన్నారు. అందుకే మానుకోట జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రాష్ట్రానికి రోల్ మోడల్



గా తయారు చేయాలని అన్నారు.అదేవిధంగా దళిత బంధు తో పాటు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, సదువాల అనిల్, అలవాల ఆనంద్, శేషం ప్రశాంత్ పడిశాల కుమార్, సోమారపు ఎల్లయ్య, రాయి కంటి సమ్మయ్య, కురువల్లి సురేష్, నూనె శ్రీనివాస్, నాతరి పరమేశ్వర్, సువర్ణపు ముత్తయ్య, గుమ్మడి గణేష్, నరసింహారావు, పులిపాటి నాగరాజు లాలయ్య. తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

ఎస్పి శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా వ్యాప్తంగా జులై 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ మ్సుస్కాన్- బృందాలు దాడులు నిర్వహించి 31 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ మరియు జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం జులై నెలలో ఆపరేషన్ మ్సుస్కాన్‌లో మొత్తం 31 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగింది అన్నారు ఇందులో 2 మంది అమ్మాయిలు ఉండగా 29 మంది బాలురు ఉన్నారు ఉన్నారు . డిఎస్పీ సీసీఎస్ మోహన్ నేతత్వంలో ఆపరేషన్ మ్సుస్కాన్(2) బృందాలు మహబూబాబాద్ మరియు తొర్రూరు సబ్ డివిజన్ లో బాల కార్మికులను గుర్తించి పట్టుకున్న వారిని %జబొజ, ణభూఉ% వారికి అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం 20 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటిని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుక బట్టీలు,నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హెూటల్స్‌లో, రైల్వే బస్సు స్టేషన్‌లు, బిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని, బాల కార్మికులుగా కొనసాగినవారు. వీరికి సరైన విద్య లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిపోతున్నారన్నారు అన్నారు . పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని, ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని..! చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని..! కానీ అభివద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందని..! బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలియజేశారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల



వారం రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు.ఇటివల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని అఖిల భారత రైతు సంఘం అధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా మండలంలోని అనేక గ్రామాలలో వరి,మిరప నార్లు పోసుకొని, ప్రత్తి పంటలు వేసుకున్న రైతుల పంటలు వర్షాలకు మొత్తం కొట్టుకొని పోయి, పొలాలు, చేనులలో ఇసుక మేటలు పెట్టాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా వారిని పట్టించుకోకపోవడం శోచనీయం అని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జ్ తహశీల్దారు వీరన్న కు అందించారు.ముందుగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మనోహర్, యం.వీరభద్రం,నాయకులు సక్రు, వీరు, రంగమ్మ, వెంకన్న,సర్వయ్య,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలను, మీడియాని స్కూల్‌కు రాకుండా నిషేధించడం అప్రజాస్వామికం

ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి లకావత్ సతీష్

నవతెలంగాణ-నరసింహులపేట




విద్యార్థి ఉద్యమాల ద్వారా ఏర్పడిన తెలంగాణలో విద్యార్థి సంఘాలపై నిర్బంధం ఇది ఎక్కడ రాచరిక ప్రభుత్వమో అర్థం కావడం లేదని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి లకావత్ సతీష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు విని హక్కు విద్యార్థి సంఘాలకు లేదా,? అసలు సంఘాలు వద్దనే మీ నియంతత్వ పాలన చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందా,! అని ఆయన ప్రశ్నించారు పాఠశాల విద్యా డైరెక్టర్ దేవసేన ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యార్థి సంఘాలను కట్టడి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం దుర్మార్గం అన్నారు స్కూళ్లలో ఉండే సమస్యలు వెలుగులోకి వస్తాయని ప్రభుత్వం భయపడుతుందన్నారు. ప్రభుత్వ మన ఊరు మనబడి వంటి కార్యక్రమాల్లో జరిగే అవినీతిని విద్యార్థి సంఘాలు వెలుగులోకి తెస్తున్నాయనే భయంతోనే విద్యార్థి సంఘాలపై నిషేధం అప్రజాసామికం అన్నారు. విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాలు వెనక తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నరసింహులపేట మండల సమితి ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు.

నిరుపేద కుటుంబాలకు అండగా వేం నరేందర్ రెడ్డి

25 కేజీల చొప్పున బియ్యం 50 కుటుంబాలకు పంపిణీ

నవతెలంగాణ కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల అర్పణపల్లి లో టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి 25 కేజీల బియ్యం 50 కుటుంబాలకు పంపిణీ చేశారు. అకాల వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు అర్పనపల్లి విధిలను సందర్శించారు. నిరు పేదల కష్టాలను చూసి చలించి పోయిన వేం నరేందర్ రెడ్డి సాయం చేయడానికి ముందుకు వచ్చారు. వడ్డెర కాలనీలో నివసిస్తున్న దాదాపు 50 నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను తీర్చేందుకే కాంగ్రెస్ పార్టీ ఉందని, ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని ఎవరికి ఆపద వచ్చినా తాను అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యులు దశ్రు నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎదళ్ళ యాదవ్ రెడ్డి,మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునవత్ రమేష్,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీశ్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ప్రభకర్ గౌడ్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి కత్తి స్వామి ప్రసాద్ నాయక్ బండారి ఎంకన్న బండారు దయాకర్ వేమ్ శ్రీనివాస్ రెడ్డి అంబటి మహేందర్ రెడ్డి హెచ్ వెంకటేశ్వర్లు అశోక్ గౌడ్ బానోత్ వెంకన్న యాకూబ్ పాషా శివరాత్రి సంపత్ ముదిగిరి సాంబయ్య సట్ల శీను యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్ గందసరి శ్రావణ్ చంటి స్వామి సమీర్ ఉన్నారు.

ఒగ్లాపూర్‌లో జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే



నవతెలంగాణ దామెర

మండలంలోని ఓబులాపూర్‌లో జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సర్వే మంగళవారం కేంద్ర కమిటీ సభ్యులు పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కమిటీ సభ్యులు మధు, వేణు, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ గ్రామంలోని ఇండ్లలో నిర్మించిన ఇంకుడుగుంతలు, ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్లు మూత్రశాలలను, తడి, పొడి చెత్త వేరుచేయడం, డంపింగ్ యార్డ్ డ్రైనేజీలను పారిశుద్ధ్యమును అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీఓ నాగరాజు, ఏపిఓ శారద, గ్రామ కార్యదర్శి, కిన్నెర రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలానికి ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఇమ్మడి వీరభద్రరావును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలే సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కషి చేసి ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆయనకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగుకుమార్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడ దొడ్డ జితేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, నాయకులు లునావత్ పంతులు నాయక్,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్,నాయకులు గూడ నరేందర్ వర్మ, బొట్ల మధు, భూక్య భాస్కర్, మహమ్మద్ అలీ, దబ్బెట నరేష్, రాజశేఖర్, బర్ల రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటితో కళకళలాడుతున్న అమృత సరోవర్ కుంట



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోనిమంగ్యా తండా జీపీలో అభివృద్ధి చేసిన అమృత్ సరోవర్ నీటికుంట ఇటీవల కురిసిన వర్షాలకు ఆనీటి కుంట జలకళను సంతరించుకుంది. నిండుకుండలామారిన ఈ కుంట గొర్రెలు, మేకలు, పశువులకు, పిచ్చుకలకు తదితర జీవరాశులకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుంది. ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ల్లో ఈ అమృత్ సరోవర్‌ట్యాంకు నిర్మాణంలోపాల్గొన్న ఈజీఎస్ కూలీలకు ఆహ్వానం అందనున్నది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

సీఐని సన్మానించిన 'డిస్నీల్యాండ్' యాజమాన్యం



నవతెలంగాణ-దామెర

మంగళవారం శాయంపేటకు నూతనంగా బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేషను దామెర మండలం ఓగ్లాపూర్ లో గల డిస్నీల్యాండ్ స్కూల్ డైరెక్టర్స్ డి రాకేష్, భాను, డి.దినేష్ చందర్ సలహాదారు లక్ష్మీ శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎల్లయ్య శ్రీనివాస్ సతీష్, అంజాత్, రాజేష్, శ్రీను పాల్గొన్నారు.

నీట మునిగిన పంటలు..పెట్టుబడి కోల్పోయిన రైతులు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నీటిలో మునిగిపోయిన మొక్కజొన్నపత్తి పంటలు ఐదు రోజులైన నీరు తగ్గకపోవడంతో పంటలు నీటిలో మునిగిపోయి మొక్కలు నీటిలో మురిగిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు పూర్తిగా కోల్పోతున్నారు. ఆత్మకూరు మండలం అక్కంపేట, నాగయ్యపల్లి, పెద్దాపురం, చౌళ్లపల్లి, కామారం, నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాలలో వందలాదిఎకరాలు నేటి వరకు నీటిలో మునిగి పోయాయి. పంటలన్నీ మురిగి పోతున్నాయని అక్కంపేట రైతు రేగులపోచందర్ దంపతులు తలలు పట్టుకున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం కానీ వ్యవసాయ శాఖ గాని తమ పంటల వైపు కన్నెత్తి చూడలేదని రైతు పోచందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు 60 వేల పెట్టుబడి అయిందని గతంలో అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంటలను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయామన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారంతోపాటు ఉచిత ఎరువులు, విత్తనాలను అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఆర్టీసి విలీనం మాట ఉత్తదే : కాంగ్రెస్



నవతెలంగాణ-పర్వతగిరి

ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాట ఉత్తదేనని సిఎం కేసీఆర్ ఇదివరకు ఇచ్చిన మాటనే నేటి వరకు కూడా నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన విడ్డూరంగా ఉందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గాని ఉంటే గతంలో ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే కార్మికులు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంస్థ ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రభుత్వం చేయవలసింది రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేయాలి కానీ క్యాబినెట్లో ఒక మంత్రి వర్గం క్యాబినెట్ ఏర్పాటు చేసి ఒక మంత్రి ద్వారా పట్టడం చేయడం తగదన్నారు. ఒకవేళ మంత్రి చేయాలనుకుంటే రవాణా శాఖ మంత్రి ద్వారా చేయించాలి కానీ ఈ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను కేవలం ఎలక్షన్ ఓటు బ్యాంకు కోసమే చేస్తున్న తప్ప కార్మికుల మీద ఆర్టీసీ సంస్థ మీద ఈ ప్రభుత్వానికి ఎటువంటి ప్రేమ లేదని అన్నారు.

రేపు రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు గతంలో రావలసిన బకాయిలు ఒకే దాపలో కార్మికులకు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని శ్రీనివాస్ నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్దన్, పోకల శంకర్, వీరస్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన పద్ధతులు అలవాటు చేసుకోవాలి



నవతెలంగాణ-కాజీపేట

మారుతున్న జీవనశైలి విధానం ద్వారా బిపి, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని 62 డివిజన్ స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ అన్నారు. కాజీపేట మండలం సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధులత అధ్యక్షతన సోమిడి కమ్యూనిటీ హాల్లో సోమవారం తమిళనాడు ఎంజీఆర్ యూనివర్సిటీ గాంధీగ్రామ్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్‌హెల్త్ ఎడ్యుకేషన్ శిక్షణార్ధి శ్రీలత నిర్వహించిన రక్తపోటుపై గ్రామనాయకుల శిక్షణ శిబిరానికి కార్పొరేటర్ జక్కుల రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామని ప్రస్తుత ప్రజల జీవనశైలి విధానం మారిందని, ఫాస్ట్ ఫుడ్, నిలువ ఉంచిన పచ్చళ్ళు వంటివి తగ్గించుకోవాలని, ఆరోగ్యపరమైన పద్ధతులు, నడక, వ్యాయామం, యోగ వంటివి అలవర్చుకోవాలన్నారు.

అనంతరం జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందితో పాటు మెప్మా అంగన్వాడి సిబ్బంది జీవనశైలి వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని, ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఎన్ సిడి స్క్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఉచితంగా నెలకు సరిపడే మందులు అందిస్తున్నామని, జిల్లాలో 95,548 మంది బీపీ 49,262 మంది షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరూ రెగ్యులర్గా బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలని, ప్రభుత్వం ఆరోగ్యం మహిళా క్లినిక్ల ద్వారా అందిస్తున్న సేవలు వినియోగించుకోవాలన్నారు.

మాయ మాటలతో బలవంతంగా పన్నుల వసూల్



నవతెలంగాణ-ఐనవోలు

మండలం పంథిని గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని దళితులను మోసంచేస్తూ మాయ మాటలు చెప్పి ఇంటిపన్ను, నల్ల పన్నులు వసూలు చేస్తున్నారు. గ్రామంలోని దళితులందరికీ దళిత బంధు వస్తుందని, అందరూ అప్లయి చేసుకోండి అని చెప్తూ ఇంటిపన్ను, నల్ల పన్నులు కడితేనె దళిత బంధు దరఖాస్తు పత్రములు తీసుకుంటా లేకుంటే ఫామ్ తీసుకోను అని అందరిని ఇబ్బంది పెడుతూ పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా బరిగెల సదానందం మాట్లాడుతూ ఇంటి పన్ను, నల్లాపన్ను కడితేనే దళిత బంధు దరఖాస్తు ఫారం ఇస్తానన్నారు. బాధితులలో నేను కూడా ఉన్నాను. దళిత కాలనీలో వీధి దీపాలు వెలుగాకున్న, ఇరువైపులా చెట్లుఉన్నా చూసుకోరు, నల్లలు రాకున్నా చూసుకోరు, గ్రామపంచాయతీ ఆవరణంలో కూర్చొని పించన్లు ఇచ్చే రోజు మాత్రం వద్దుల దగ్గర పించన్ల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారు. డిపిఓ ఐనవోలు మండల పరిధిలోని పంథిని గ్రామ కార్యదర్శికి ప్రత్యేకంగా దళిత జీవో ఏమన్న ఇచ్చారా ? దళిత బంధు అమలు విషయంలో కూడా కార్యదర్శి కి ప్రత్యేక అధికారాలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు. డిపిఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం చారిత్రాత్మకం : నన్నపనేని





నవతెలంగాణ-కాశిబుగ్గ / మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. 43,373 మంది ఆర్టీసీ సిబ్బందిని విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ మంగళవారం వరంగల్ బస్‌స్టాండ్ వద్ద సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్, హరీష్, పువ్వాడ చిత్రపటాలకు ఆర్టీసీ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు గుండెకాయ లాంటి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మకమైనదన్నారు. నష్టాల బాటలో ఉన్న దీనిని తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం పరంగా ఎంతో ఆదుకున్నారు. అంతిమంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి అందులో పనిచేస్తున్నవారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమనేది సామాన్య విషయం కాదన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో నాయకులు వచ్చారు కానీ ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ తీసుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీలో పని చేస్తున్న ప్రతి కార్మికుడు తన జీవితాంతం ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాడన్నారు. తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని, తాను ఆర్టీసీ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా, నగర అధ్యక్షుడిగా సుమారు నాలుగు పర్యాయాలు పనిచేశానని, తెలంగాణ ఉద్యమంలో ఇతర రాజకీయ పార్టీల ప్రభుత్వాలు ఉన్నా గానీ ఒక్క డిపో కూడా ఓడిపోకుండా కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమానికి ఓటమి ఉండొద్దని అన్ని డిపోలలో గెలిపించడం జరిగిందని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ మజ్దూర్ యూనియన్ సొసైటీ ఎన్నికల్లో విజయఢంకా మోగించాం. అంతటి చరిత్ర కలిగిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆర్టీసీ కార్మికుల కోసం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయంతో సీఎంకు పాదాభివందనం చేశారు. ఆనాటి ఆర్టీసీ అధ్యక్షులు హరీశ్ రావు, మంత్రి కేటీఆర్, మంత్రులు అజయ్ కుమార్, బాజిరెడ్డి గోవర్ధన్ తోపాటు ఆర్టీసీ కార్మికులందరికీ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, చెర్మన్లు, డైరెక్టర్స్, మాజీ చెర్మన్లు, ఆర్టీసీ కార్మికులు, డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆర్టీసీ విలీనంతో సంబరాలు

వర్ధన్నపేట : తెలంగాణ రోడ్డు రవాణా సంస్థను తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు టిఆర్ఎస్ నాయకులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఎస్ఆర్టీసీ కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీలో కార్మికులుగా పనిచేస్తున్న వారు ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు ఆర్టీసి కార్మికులు, బి ఆర్ ఎస్ నాయకులతో కలసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తమ ఆశలను నెరవేర్చిన కేసీఆర్ కి కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్, మంచాల రామకష్ణ, సిలివరు కుమారస్వామి, మాషెట్టి. సోమయ్య, హన్మకొండ. సుధాకర్, పొరనందు.రాజు, తిరుపతి.సురేష్, బక్కథట్ల.రాజు, కంజర్ల.రవి, కన్నం.కుమార్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సి ఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పర్వతగిరి : మండల కేంద్రంలోని బస్ స్టాండ్ అవరణలో ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల మండల అధ్యక్షులు ఇస్లావత్ దేవిలాల్, కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్, అడ్వైజర్ రంగు వెంకటేశ్వర్లు, చీఫ్ అడ్వైజర్ అశోక్, కోశాధికారి ఆర్షం యుగేందర్, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మాజీ జెడ్పిటిసి లూనవత్ పంతులు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేదర్ రెడ్డి, సర్పంచ్ లు బానోత్ వెంకన్న నాయక్, రాపాక రేణుక నాగయ్య,మండల యూత్ అధ్యక్షులు గూడ నరేందర్ వర్మ, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ,నాయకులు జంగిలి బాబు, అర్శం కుమార్ తదితరులు ఉన్నారు.



కోనారెడ్డి చెరువు కట్ట అక్రమాలపై విచారణ జరపాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

కోనారెడ్డి చెరువు కట్ట 2020 ఆగస్టులో అధిక వర్షాలకు తెగిపోతే 2022 వరకు కట్ట మరువతులు చేయకుండా కాలయాపన చేయడం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అలసత్వానికి నిదర్శనమని డాక్టర్ సంకినేని వెంకట్ విమర్శించారు. మంగళవారం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు కట్ట ప్రాంతాన్ని ఆయన ఎమ్మెస్పీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోనారెడ్డి చెరువు కట్ట నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ.13 కోట్ల 64 లక్షల రూపాయలు మంజూరు చేసి కాంట్రాక్టర్లతో నాసిరకం పనులు చేయడం అధికార పార్టీ అవినీతికి నిదర్శనం అన్నారు. చెరువు కట్ట నిర్మాణపు పనులు నాసిరకంగా, చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కమిషన్లకు అలవాటు పడి నోరు మెదపకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. చెరువు కట్ట తెగి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ పొలాలు కొట్టుకుపోయి రైతులు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం ఎమ్మెల్యేకు రైతుల పట్ల ఎంతటి ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు. గడిచిన వారం కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి నూతనంగా నిర్మించిన చెరువు కట్ట వద్ద మళ్ళీ తెగే ప్రమాదం ఉందని వారి నాశనం పనులు ఎక్కడ బయటపడతాయి అనిఆందోళన చెంది వారి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి 100 సంవత్సరాల క్రితం నిర్మించిన చెరువు అలుగు మెత్తడిని సహాయంతో తొలగించి చెరువులో నీటిని బయటికి పంపడం అధికారుల అవివేకానికి నిదర్శనం అని మండిపడ్డారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోనారెడ్డి చెరువు కట్ట నాసిరకం పనుల వలన ఇటు రైతులు ఎంతో నష్టపోయారని విమర్శించారు. కోనారెడ్డి చెరువు కట్ట నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొనికల మధుగౌడ్, ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలతో ప్రజల పరేషాన్

డెంగ్యూతో మంచం పట్టిన బాలిక - తెరుచుకొని పల్లె దవాఖాన



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తడిచి దుర్వాసన, దుర్గంధంతోపాటు దోమలకు నిలయంగా మారాయి. దోమల కాటుకు గురైన ప్రజలు విష జరాల బారినపడి మంచం పడుతున్నారు. విజంభిస్తున్న డెంగ్యూదోమల కాటుకు గురైన ఆత్మకూర్ గ్రామానికి చెందిన గడ్డం మోక్షిత అనే బాలిక మంచం పట్టారు. గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండడంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి కురిసిన వర్షాలకు తడిచి దుర్వాసన, దుర్గంధం వెదజల్లుతుంది. డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో వాడుక నీరు, వర్షం నీరు నిల్వ నిలిచిపోవడంతో దోమలకు నిలయంగా మారాయి. సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది లేకపోవడంతో 24 గంటల ఆసుపత్రి ఉన్నా కూడా నిరుపయోగంగా మారిందని రోగులుఅంటున్నారు.

24 గంటల ఆసు పత్రిలో ముగ్గురు డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది ఉం డాల్సి ఉండగా ఒకే డాక్టరు, కనీస సిబ్బంది లేకపోవ డంతో రొగులకు వైద్య సేవలు అందడం లేదన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో డెంగ్యూ దోమల కాటుకు గురైన గడ్డం మోక్షిత అనారోగ్యంకు గురైన విషయం తెలిసిన నిరుపేద ప్రజలు తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఆరోగ్య కేంద్రం లోనే పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. గ్రామంలో చెత్త తీసేవారు లేక కుప్పలు కుప్పలుగా పేరుకుపోవడంతో దోమలు పెరుగుతు న్నాయని గ్రామస్తులు అంటున్నారు.పెద్దాపురంలో ఉన్న పల్లె దవాఖాన 12 గంటల వరకు కూడా తెరుచుకోకపోవడంతో అనారోగ్యానికి గురైన ప్రజలు పల్లె దవఖానకు వచ్చి మూసి ఉండడంతో పట్టణ దవఖానలకు పరుగులు తీస్తున్నారు.

కనీస వసతులు లేని వైద్యశాఖలలో సరిపడా సిబ్బందిని, అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

అసత్య ప్రచారాలు నమ్మవద్దు : బీఆర్ఎస్



నవతెలంగాణ-పర్వతగిరి

సామాజిక మాధ్యమాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌పై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని పర్వతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్‌గౌడ్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత 15 రోజులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆరూరి రమేష్‌పై పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీ టీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బానోతు వెంకన్ననాయక్, రాపాక నాగయ్య, గూడా నరేందర్ వర్మ, బొట్ల మధు, జంగిలి బాబు, దెబ్బట నరేష్, బర్ల రాజశేఖర్, చెడుపాక ప్రభాకర్, రాజశేఖర్, గడ్డం ఉదయ్, ఆర్యం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎస్ సమ్మయ్య సేవలు మరువలేనివి

ఏఐపీఈయూ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్‌కు చెందిన పులికంటి సమ్మయ్య 42 ఏళ్ల పోస్టల్ సేవలను అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్‌రెడ్డి కొనియాడారు. కమలాపూర్ పోస్టాఫీస్‌లో ఎంటిఎస్ గా విధులు నిర్వర్తిస్తున్న సమ్మయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దంపతులను శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి విధినిర్వహణలో చేసిన సేవలను మెచ్చుకున్నారు. అనంతరం దంపతులను సాంప్రదాయ పద్ధతిలో ర్యాలీగా ఇంటికి తీసుకువెళ్లి రిటైర్మెంట్ జీవితం సుఖశాంతులతో సంతోషంగా గడపాలని కోరారు. క్రమశిక్షణతో నిత్యం డ్యూటీ కోసం పరితపించే వ్యక్తి సమ్మయ్య అని ఆయన సేవలు పోస్టల్ శాఖలోని ప్రతి ఉద్యోగికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ నరేష్, కమలాపూర్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఆడెపు చంద్ర మోహన్, పి3 హుజురాబాద్ బ్రాంచ్అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి రజనీ కాంత్, పి4అధ్యక్షులు రాజు, కార్యదర్శి రఘురాం, విద్యాసాగర్, శ్రీనివాసచార్యు లు, తవుటం తిరుపతి, కృష్ణారావు, అనిల్, కిరణ్, రవళి, గాయత్రి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేస్తే ఖబడ్దార్....

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం మంగళ వారం హనుమకొం డలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూమహారాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలేను ఒక క్రిస్టియన్ సంస్థకు పని చేసినటువంటి స్త్రీగా వక్రీకరించి ఒక మతానికి సంబంధించిన వ్యక్తిగా చిత్రీకరించి సావిత్రిబాయి పూలే స్త్రీ జాతికి చేసినటువంటి త్యాగాన్ని గుర్తించకుండా ఆమెను అవమానించే విధంగానేటి తరం స్త్రీలు ఆమె గొప్పతనాన్ని అర్థం చేసుకోకుండా అసత్యాలు ప్రచారం చేస్తూ ఆమెను అగౌరవపరుస్తు న్నారన్నారు. నేడు మతోన్మాద పార్టీలు సంస్థలు ఆమె గొప్పతనాన్ని ఒక మతవాదిగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి విష ప్రచారాలను అన్ని వర్గాల ప్రజలుమేధావులు స్త్రీ జాతి మొత్తం ఖండించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ నాయకులు అర్షమ్ రాంకీ. ఉసిల్ల యుగేందర్. బొట్టు రాజేష్ పాల్గొన్నారు.

నాయకత్వ లోపమే నేటి దుస్థితికి ప్రధాన కారణం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్‌లో ప్రజాప్రతినిధుల నాయకత్వ లోపంతోనే వరదముంపుకు గురై ఆస్తినష్టం పెద్దఎత్తున జరిగి ప్రజలు ఇబ్బందులు పడ్డారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఎన్జీవోస్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలతో ఎన్నో కుటుంబాలు నీట మునిగి సర్వస్వం కోల్పోయి రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడింది అని హదయం ఉన్న ప్రతి మనిషి ఈ పరిస్థితిని చూసి చలించి పోవాల్సిందే అన్నారు. సంతోషి మాత కాలనీలో ఒక కుటుంబం రాత్రి వరదనీటిలో మునిగితే ఇంట్లో అన్నింటిని వదిలేసి కట్టుబట్టలతో బంగ్లా పైన గొడుగు కింద తలదాచుకున్న ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది అన్నారు. ఒక్క వానతో వచ్చిన వరదతో వరంగల్ మొత్తం రోడ్డున పడి రోధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ హదయం లేని ప్రభుత్వానికి ఇది కనిపించలేద అని ప్రభుత్వం కనీసం స్పందించలేదు అన్నారు ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కనీసం పెడకంట కూడా వారి వైపు చూడలేదు అన్నారు. ఈ సమావేశంలో 58 డివిజన్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, నిరంజన్, శ్రావణ్ యాదవ్, రూప్‌సింగ్‌లు పాల్గొన్నారు.

ఈనెల 27 నుంచి డివైఎఫ్ఐ శిక్షణ తరగతులు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 27 నుంచి 29 వరకు హనుమకొండలో జరగనున్న డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దోగ్గేల తిరుపతి కోరారు. సోమవారం హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్‌లో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని పాలకులు మోసం చేస్తున్నారని, ఎన్నికలు వచ్చినప్పుడు యువతకు ఉపాధి అనే ఆశ చూపుతూ అధికారంలోకి వచ్చాక వారిని విస్మరిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మపలికి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడంతో, దేశంలోని నిరుద్యోగ యువతకు నిరాశ మిగిలిందని, నగరంలో డివైఎఫ్ఐ రాష్ట్ర శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని వీటి జయప్రదం కోసం ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ప్రజాతంత్ర వాదులు మేధావులు, విద్యావంతులు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి మంద సురేష్, ఓర్సు చిరంజీవి, యంగ్ ఉమెన్స్ జిల్లా కో కన్వీనర్ నాంపల్లి మౌనిక, జిల్లా నాయకులు లంక దాసరి సుస్మిత, కుద్ర హర్ష, శివరాత్రి కర్ణాకర్, అనంతగిరి దేవేందర్ లు పాల్గొన్నారు.

ధూషణలపై ఉన్న శ్రద్ధ వంతెనపై లేదాయే ...?

బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్‌పై కేసు పెట్టాలి

నవతెలంగాణ-వేలేరు

మండలం గుండ్లసాగరం గ్రామం నుండి చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామానికి వెళ్లే మూల వాగు మీద ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన బ్రిడ్జిని బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా బ్రిడ్జి నిర్మించడం వల్లే వర్షాలకు బ్రిడ్జి కూలిందన్నారు. నిర్మించిన కొద్దీకాలానికే బ్రిడ్జి దెబ్బతినడం దారుణమన్నారు. ఎమ్మెల్యే రాజయ్య , ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎంతసేపు ఒకరినొకరు తిట్టుకో వడం, తప్ప ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీకడియం శ్రీహరి దష్టికి ప్రజలు తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నాడు.ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్‌రెడ్డి సొంత మండలం అయినప్పటికీ అధికారులకు ఆదేశించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంట్రాక్టర్ ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి స్థానిక ప్రజాప్రతినిధులుబ్రిడ్జి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల 50 లక్షలు నిధులు దుర్వి నియోగం అయ్యాయని, కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జి మరమ్మత్తు చేయాలని కాంట్రాక్టర్ నుండి నిధులను రికవరీ చేసి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు.బిఆర్ఎస్ నాయకులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి నిధులు దుర్వినియోగం చేసి స్వాహా చేశారని దుయ్యబట్టారు. అధికారులకు ఫోన్ చేసి మాట్లాడిన స్థానిక ప్రజాప్రతినిధులకు వత్తాసు పలకడం హేయమైన చర్య.కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు.మొత్తం వ్యవహారం మీద కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సంపత్, కిసాన మోర్చా మండల అధ్యక్షులు మారపాక కోటి, గ్రామ శాఖ అధ్యక్షులు శివరాత్రి మహేష్, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, రాములు,భైరి అశోక్, కుంట ప్రశాంత్, నవీన్, సందీప్, జంపాలు, రమేష్ గారతదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు కార్మిక బీమా : ఎమ్మెల్యే పెద్ది







నవతెలంగాణ-నర్సంపేట

ఆటో కార్మికులకు బీమా సదుపాయం కల్పించి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో నవతెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబురాలలో పాలు పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలు అందించిన విధంగా అసంఘటిత రంగ కార్మికులు అయినా ఆ టో కార్మికులకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కార్మిక బీమాను వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.పట్టణం దినదినాభివద్ధి చెందుతున్నందున ఆటో కార్మికులు అడ్డ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే పోలీస్, రెవిన్యూ ,మున్సిపల్, కార్మిక శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, హమాలి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీ నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలడుగుల రమేష్ ,బస్టాండ్ అడ్డా అధ్యక్షులు రాజు, మాదన్నపేట రోడ్డు అడ్డా అధ్యక్షులు నర్సయ్య, నాయకులు దేవులపల్లి గణేష్, పెండెం వెంకటేశ్వర్లు, అశోక్, కరుణాకర్, ప్రేమ్, సాయి ,ప్రవీణ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ఆగస్టు ఒకటి ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో హనుమకొండ చౌరస్తా నుండి వేలాది మందితో ఆటో డ్రైవర్స్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరంఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం నిర్వహిస్తూ అనేక సభలు సమావేశాలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఆటో డ్రైవర్లకు 1000 కోట్ల నిధులతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎండనక వాననక రేయింబవళ్లు కష్టపడుతున్న ఆటో డ్రైవర్స్ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు, రాష్ట్రంలో ఉన్న 6 లక్షల ఆటో డ్రైవర్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

ఎల్కతుర్తి : ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నుండి పోలీస్ స్టేషన్ మీదు గా, గ్రామపంచాయతీ వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షుడు లోకిని తిరుపతి, జంగం రాజు, గౌరవసలహాదారు వెంకటేష్ యాదవ్, సాయి కష్ణ, సాంబరాజు, దాసు, చేరాలు హింగే రమేష్ ,పైడిపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా మంగళవారం నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథులుగా నడికూడ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), సర్పంచ్ ఊర రవిందర్ రావు, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, దళితబంధు మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్ పాల్గొని కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నడికూడ మండల ఆటో యూనియన్ స్టికర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్,ఆటో డ్రైవర్ల గౌరవ అధ్యక్షులు దురిశెట్టి రవి, మండల అధ్యక్షులు తాళ్ల శంకర్, ఉపాధ్యక్షులు వంశీ, శంకర్ రాజు, గోనెల రమేష్, ఉపాధ్యక్షులు ఉప్పుల శ్రీకాంత్, కోశాధి కారి శ్రీనివాస్, చౌటపర్తి అధ్యక్షులు ఓదెలు, ఉపాధ్యక్షులు భాస్కర్,కోశాధికారి శ్రీనివాస్, వివిధ గ్రామాల ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : ప్రపంచ ఆటో కార్మికుల ర్యాలీని తహసిల్దార్ సెంటర్లో జెండా ఊపి ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రంజిత్ రెడ్డి లు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల నుండి భారీ ఎత్తున ఆటో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మార్కెట్ యార్డులో జరిగిన సమావేశం నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మెడం సురేష్ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి, ఎస్సై జానీ పాషా, సిఐ హధిరామ్ ,తాటిపల్లి శివకుమార్ ,మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబద్ధతతో బాధ్యతగా వాహనాలు నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడం రాజు , శ్రీరంగం శ్రీనివాస్, ఉల్లేరావు ప్రభాకర్ ,పొదిలా సురేష్ చంద్రుగొండ దీక్షకుంట సూరిపల్లి పెద్ద కొరుపోలు అమీనాబాద్ ఏనుగల్ గ్రామాల ఆటో అడ్డాల నేతలు బిక్షపతి, శ్రీను, యాకయ్య, పాషా, రాజు, లతోపాటు అంతయ్య, పులియా, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిట్ వరంగల్ నాలుగు ప్రఖ్యాత సంస్థలతో అవగాహన ఒప్పందం



నవతెలంగాణ-కాజీపేట

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్లో జాతీయ విద్యా విధానం 2020 మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ శిక్షా సమాగం 2023 విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐఐటీ,ఎన్ఐటీ, విశ్వవిద్యాలయాలు, ఎన్సీఈఆర్టీ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ ఈబీఎస్బీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగ కార్యక్రమంలో ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఏక్ భారత్ శ్రేష్ట భారత్ ఈబీఎస్బీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. శ్రీనివాస్, బీటెక్ విద్యార్థులు రుత్విక్, రేవంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిట్ వరంగల్ నాలుగు ప్రఖ్యాత సంస్థలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది.ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విశాఖపట్నం ఐఐఎంవీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కర్నూలు ఐఐఐటీ కర్నూలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భువనేశ్వర్ ఐఐటీబీబీఎస్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జమ్మూ ఐఐటీ జమ్మూ లతో ఎంఓయూలు కుదుర్చుకుంది. భాగస్వామ్య సంస్థల మధ్య పరస్పర విజ్ఞానం విద్యా వనరుల మార్పిడిని ప్రోత్సహించడం ద్వారా సహకార ఫ్యాకల్టీ ఏర్పాటు చేయడం ఈ అవగాహన ఒప్పందాల లక్ష్యమని నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు.

సీఎం కేసీఆర్ పాలనలోనే ప్రజా సంక్షేమం

నవతెలంగాణ-హసన్పర్తి

బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ పాలనలోనే ప్రజా సంక్షేమమని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్పర్తిలో ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు మేకల రమేష్, జన్ను ఆరో గ్యం, ఎండీ నవీద్, సమన్వయ కమిటీ సభ్యులు పిట్టల కుమారస్వామి, పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షుడు కేదాసి రాజేష్, బీఆర్ఎస్ నాయకులు దీకొండ భిక్షపతి, ఇమ్మడి రాజేందర్, గౌరిశెట్టి క్రిష్ణమూర్తి, వెలిగేటి రాజిరెడ్డి, వల్లాల శ్రీకాంత్గౌడ్, మేకల రాజేందర్, పోతరాజు స్వామి, తాళ్ల సంపత్, వేల్పుల సాయి, రాజు, వినయ్, శ్రీకాంత్, తిరుపతి, కిరణ్, నాగరాజు, సురెందర్, మధు, యువరాజ్, శిమాన్, అన్నమాచారి, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నేరం



నవతెలంగాణ-హసన్పర్తి

మానవ అక్రమ రవాణ నేరమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసుల కోటయ్య అన్నారు. మండలంలోని నాగారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మానవ, బాలల అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్ఎంసీ సాంఘీక సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పసుల కోటయ్య, సుదర్శన్లు విద్యార్థులనుద్దేశించిమాట్లాడారు.మానవ అక్రమ రవాణా దేశంలో ఎక్కువ శాతం గురయ్యేది ఆడపిల్లలని సర్వేలు చెబుతు న్నాయన్నారు. వెట్టి చాకిరి, వ్యభిచారం కొరకు భయంకరమైన ప్రమాదకరమైన కర్మగారాలలో పిల్లలను ఒక చోట నుంచి ఇంకొక చోటికి అక్రమ వ్యాపారం చేస్తున్నటువంటి ముఠాదారులను ట్రాఫికర్లను అరెస్టు చేసి శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. సమాజం పరిస్థితులను అవగాహన చేసుకుని దీనికి దూరంగా ఉండి క్రమశిక్షణయుతమైన విద్యను కొనసాగించాలన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు వినయ, విధేయతలు, క్రమశిక్షణ, గురువుల ఎడల గౌరవభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శాంత, కే.రవీందర్, సోనీ, హెచ్.వేణుగోపాలు,70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో పూరి గుడిసెకు నిప్పు

లక్ష రూపాయలపైన ఆస్తి నష్టం - మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది





నవతెలంగాణ-రాయపర్తి

మద్యం మత్తులో వ్యక్తి నివాసం ఉంటున్న పూరి గుడిసెకు నిప్పట్టిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికుల కథనం మేరకు మండలంలోని బురహన్ పల్లి గ్రామ శివారు భోజ్యా తండాకు చెందిన భూక్య రెడ్యా - కౌసల్యలకు ఒక కుమారుడు దేవా ఒక కుమార్తె ఉండగా ఇద్దరికి వివాహం జరిగింది. దేవా తల్లిదండ్రులు చీటి డబ్బులు కూతురుకు ఇచ్చారని వారితో గత రెండు రోజులుగా గోడవపడుతున్నాడు. మంగళవారం మద్యం మత్తులో నివాసముంటున్న పూరి గుడిసెకు నిప్పు పెట్టాడు దాంతో గుడిసేలోచి మంటలు భారీగా చెలిరేగడంతో స్థానికులు వర్ధన్నపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేసిన్నట్లు వివరాలు. గుడిసెలో ఉన్న వంట గ్యాస్ సిలిండర్ పేలిపోగా టీవీ, ఫ్యాన్, ఆరు క్వింటాలు బియ్యం, బట్టలు, వంట సామగ్రి పూర్తిగా దగ్ధమైన్నట్లు తెలిపారు. సుమారు ఒక లక్ష ఎనభై వేల రూపాయల ఆస్తి నష్టం జరుగుతుందని చెప్పారు. ఫైర్ సిబ్బంది స్టేషన్ హౌజ్ ఆఫీసర్ భద్రయ్య, యాదగిరి, యాకయ్య, కష్ణ కుమార్, పాషా, కరుణాకర్ రావు పాల్గొన్నారు.

కేంద్ర బందంతో కలెక్టర్ పర్యటన

నవతెలంగాణ-రాయపర్తి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న, బీటీ రోడ్లను, పంటలను మంగళ వారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మండలంలోని ఊకల్ గ్రామంలో పర్యటించారు. ఊకల్ కొండాపురం గ్రామాలను అనుసంధానం చేసే బీటీ రోడ్డు వర్షం నీటి తాకిడికి కొట్టుకు పోవడంతో రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.అధికారులు పంట నష్టం వివరాలను సేకరించాలని తెలిపారు. ఆమెతో పాటు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, నీటి పారుదల శాఖ డిఈఈ కిరణ్ కుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ తుల రాంమ్మోహన్, సర్పంచ్ హరినాధ్ ఉన్నారు.



వరద బాధితులకు పలువురి చేయూత

ఎమ్మెల్యే సీతక్కను విమర్శించడం సిగ్గు చేటు

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్



నవతెలంగాణ -ములుగు

సాయం చేయడానికి చేతగాని వ్యక్తులు ములుగు ఎమ్మెల్యే సీతక్కను విమర్శించడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఎద్దేవా చేశారు. మంగళవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు తెగి వాగులు ఉప్పొంగి అనేక గ్రామాలు ముంపుకు గురై సుమారు 17 మంది మరణిస్తే అభాగ్యులైన బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం బాధితులకు బియ్యం,నిత్యావసర సరుకులు అందించి అండగా ఉంటున్న ఎమ్మెల్యే సీతక్కను బిజెపి నాయకులు విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. భారీ వర్షాలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం సాయం చేయకుండా ఇలాఅసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెల్పూర్ మొరం చపల్లి దగ్గరకు వచ్చి పక్కనే ఉన్న బుర్గ్గాపేట రావడానికి సమయం లేదా అని ప్రశ్నించారు. సీతక్కను విమర్శించే వారు ములుగుకు కిషన్‌రెడ్డినీ రప్పించడం చాతగాదని, కేంద్ర ప్రభుత్వం నుండి బాధిత కుటుంబాలను ఆదుకోవడం చాతగాదని అన్నారు. మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 లక్షల చొప్పున ప్రభుత్వాలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్,బండి శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవంత్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమల్జేయాలి : టీపీయూఎస్

నవతెలంగాణ-చిట్యాల

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని దీనికి టిపియూ ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మండల అధ్యక్షులు కానుగుల రఘుపతి అన్నారు మంగళవారం ప్రకటనలో కోరారు. మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి టిపియూఎస్ మండల శాఖ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అనేది 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగంలోకి వచ్చిన ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. 25 ,30 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం దారుణమైన సంఘటనగా పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2004 కంటే ముందున్న వారి మాదిరిగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్ జిల్లా బాధ్యులు సదయ్య మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు అశోక్ సతీష్ లు పాల్గొన్నారు.



ఘనంగా పిఎంఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని బండ్ల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి మండల కేంద్రంలోని దీప్తి పంక్షన్ హాల్ ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధి గ్రామాల్ల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజలకు పండ్లు,స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లేశం, ఎంపిటిసి భిక్షపతి,పార్టీ ఓబి సెల్ మండల అధ్యక్షుడు బర్ల కుమార్, జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బిట్ల బాబు, రాజు ,ఉప్పలయ్య, నాగభూషణం, భృగుమహర్షి, నర్సింహులు, ఉపేందర్, భాస్కర్, మహేందర్, మల్లేశం, మురళి, వీరయ్య యువసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పెయింటర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

పెయింటర్స్ కార్మికుల మండల కమిటీ మంగళవారం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు తాటికొండ (సున్నం) యాదగిరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. మండల అధ్యక్షుడుగా మారపాక ప్రశాంత్, కమిటీ సభ్యులుగా రవి, హరీష్, కిషోర్, మరో ఆరుగురిని ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. పెయింటర్స్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఋణాలు మంజూరీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పెయింటర్స్ కుమార్, మధు, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్ పూర్ నూతన ఏసీపీగా ఎస్ శ్రీనివాసరావు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్ డివిజనల్ నూతన ఏసీపీగా ఎస్. శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో స్టేషన్ ఘన్ పూర్ ఏసీపీగా పనిచేసిన దురిశెట్టి రఘుచందర్ బదిలీపై జగిత్యాల డీసీఆర్బీకు వెళ్లారు. వర్ధన్నపేట నుంచి శ్రీనివాస రావును స్టేషన్ ఘన్ పూర్ నూతన ఏసీపీగా వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ మాట్లాడుతూ డివిజనల్ పరిధిలో అన్ని మండలంలోని, అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పాటుపడతానని మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఆయన కోరారు. నూతన ఏసీపీని సీఐలు రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు జే. నాగరాజు, బి. వినయ్ కుమార్, రఘుపతి, ప్రవీణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.





సింగరేణి యువ కార్మికులు ఆదర్శం...

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవల కురిసిన వర్షాలకు అతలాకుతలం అయిన ములుగు జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో సింగరేణి యువ కార్మికులు పర్యటించి నిత్యావసరాలు పంపిణీ చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. గతవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు జిల్లాను వరదలు ముంచెత్తాయి..దీంతో చాలా అటవీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎటువంటి సంబంధాలు లేని మారుమూల ప్రాంతాలకు వెళ్లి భూపాలపల్లి సింగరేణి యువ కార్మికులు ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గిరిజనులకు తమ వంతు తోచిన సాయం చేస్తూన్నా యువ కార్మికులను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు. సీనియర్ అండర్ మేనేజర్ కష్ట క్రాంత్, ఓర్మెన్ నరేష్, సందీప్ ఠాకూర్, రవితేజ ఓర్మన్,ఆత్మీయ సేవ సమితి సొసైటీ అధ్యక్షులు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



బ్రిక్స్ అసోసియేషన్ చేయూత

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి మండలంలోని మొరంచపల్లి గ్రామ వరద బాధితులకు సాయి గణపతి బిక్స్ అసోసియేషన్ చేయూతను అందించింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల బ్రిక్స్ అసోసియేషన్ సభ్యుల నుండి సేకరించిన 84 వేల రూపాయలను 69 ముంపునకు గురైన వరద భాధిత కుటుంబాలను పరామర్శించి నగదు అందజేశారు.. ఒక్కొక్క కుటుంబానికి వెయ్యి నుండి రెండు వేల వరకు అందించి భరోసా ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు తిరునగరి వేణు, ప్రధాన కార్యదర్శి చిదురాల రవీందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినెని రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు రామిడి కష్టారెడ్డి, బోయిని వినోద్ కుమార్, కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు కర్ర సత్తిరెడ్డీ , సభ్యులు పుట్ట రవీందర్, చిదిరాల ఆనందం, రణధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సరుకులు పంపిణీ

గతవారం మురిసిన భారీవర్షాల వలన జయశంకర్ భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం పూర్తిగా వరద ప్రభావితమై వంటి సామాగ్రి, వంట పాత్రులతో సహా నిత్యావసర వస్తువులు కొట్టుకు పోయయి. గామస్తులందరూ



ఆపన్న హస్తం కొరకు ఎదిరిచూస్తున్న వేళ అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ శాఖలు తమకు తోచిన విధంగా గ్రామస్తులకు ఆసరాగానిలుస్తున్నారు. మంగళ వారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న భోదన, భోదనేతర సిబ్బంది వరద బాధితులకు నిత్యావసరం వస్తువులను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ శ్యాంప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు. పాల్గొన్నారు.

రైస్ బ్యాగులు అందజేత

మల్హర్‌రావు : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అరేవాగు, తీగలవాగు, మానేరు బ్యాక్ వాటర్ ద్వారా ఇండ్లలోకి నీరు చేసి నిత్యావసర సారుకులతోపాటు, విలువైన వస్తువులు తడిసి ముద్దయి మండలంలోని చిన్నతూండ్ల, మల్లారం, రావులపల్లి గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మంగళ వారం బియ్యం బ్యాగులు అందజేశారు. చిన్నతూండ్లలో 80 మందికి, మల్లారంలో 32, మందికి,రావులపల్లిలో 40,పివి నగర్‌లో8 మొత్తం 200మందికి అందజేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, నిరుడు కొమ్మ రాజేశ్వర్ రావు,బండ కిషోర్ రెడ్డి, మురళి, గిరినేని రాజేశ్వర్ రావు, లింగన్నపేట శ్రీదర్, రూపేస్‌రావు, రాజునాయక్, లింగయ్య, లింగన్న రమేష్, బలరాం, శంకర్,రాజయ్య హకీమ్, సురేష్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామంలోని ఎస్సీ కాలనీలో సర్వం కోల్పోయిన 30 కుటుంబాలకు మంగళవారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన యాస పూలమ్మ, సామ సరోజన, వెలిశాల ధనమ్మ, కొడిమాల జ్యోతి, కుంట వసుధ, మాచర్ల రజిత, మెస్ విజయ్ కుమారి, నిమ్మల సుహాసిని, పిట్టల భాగ్యలక్ష్మి, ముంద్రాతి సరిత, సామ సమ్మక్కలు ఆర్థికంగా తలా కొంత డబ్బులు జమ చేసుకొని నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ముందుకు వచ్చి వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు సహాయం అందించాలని సూచిస్తున్నారు. పలువురు మహిళా సంఘాల సభ్యులు కూడా వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు.

భక్త మార్కండేయ సేవా సంఘం చేయూత

గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో భక్త మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో పలువురు వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించినట్లు సంఘం అధ్యక్షులు ముంద్రాతి ప్రవీణ్ తెలిపారు. మంగళ వారం పస్రా గ్రామంలో ఇటీవల వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన పాపాన సిద్ధు, దుబాసి సాంబయ్య కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి వంద కిలోల బియ్యం 5 కేజీల నూనె 5 కేజీల కందిపప్పు చొప్పున ఇతర నిత్యవసరాలను కూడా అందించారు. ఉపాధ్యక్షులు వడ్డేపల్లి కష్ణ, ప్రధాన కార్యదర్శి ఇంజపురి సూర్యప్రకాష్, కోశాధికారి ఖ్యాతం సూర్య నారాయణ, గౌరవ అధ్యక్షులు పెద్దరామయ్య యాదగిరి, రాజయ్య, నాగయ్య, సునీల్, సతీష్, ఐలయ్య, అశోక్, సుబ్బారావు, శ్రీను, కష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కొండాయికి నిత్యావసర సరుకుల వాహనం....

నవతెలంగాణ -ములుగు

కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం కొండాయి బాధితులకు నిత్యవసర సరుకుల వాహనాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పంపించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో పంపబడిన ఒక లక్ష విలువ గల ఎనిమిది రకాల తో కూడుకున్న (ఐదు కిలోల బియ్యం, ఒక కిలో చక్కెర, కందిపప్పు, ఉప్పు, ఒక లీటర్ ఫ్రీడమ్ ఆయిల్, పసుపు, కారం, మసాలా)నిత్యావసర సరుకులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏటూరు నాగారం మండలం కొండాయి ముంపు గురైన 160 బాధిత కుటుంబాలకు వాహనంలో పంపించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ వరంగల్ మాధవి, ఎల్ డి ఎం రాజ్ కుమార్, డివిజనల్ మేనేజర్ వరంగల్ రిషి సౌరబ్, ములుగు బ్యాంకు మేనేజర్ సైదులు, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మండల కాంగ్రెస్ వితరణ

మంగపేట : భారీ వర్షాలకు వచ్చిన వరదలతో ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో చనిపోయిన, ఆస్తి నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు ఆదుకునేందుకు ముందుకు వచ్చినట్లు కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య తెలిపారు. మంగళవారం పార్టీ నాయకుల నుండి సేకరించిన 62 వేల నగదు, 5 క్వింటాల్ల బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సీతక్కకు అందజేసినట్లు సోమయ్య తెలిపారు. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేంద్రబాబు, జిల్లా ఆర్టిఐ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు గాదె శ్రావణ్ కుమార్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాద మల్లయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు టీవీ హిదాయతుల్లా, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యోరి యానయ్య, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు సిద్ధాబత్తుల జగదీష్, పాల్గొన్నారు.



రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-గోవిందరావుపేట

గోవిందరావుపేట మండల కేంద్రంలో వరదల వల్ల నీటి మునిగి, ఇల్లు కూలి సర్వస్వం కోల్పోయిన బాధితులకు మంగళ వారం మండల కేంద్రంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో ములుగు ఎమ్మెల్యే సీతక్క నిత్యావసరకులను అందించారు. 300 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25కేజీల బియ్యం, వంటనూనె, ఉల్లిగడ్డ, చింతపండు, కారం, పసుపు, బ్లాంకెట్లు, బట్టలు, చాపలు, చీరలు, ఉప్పు ప్యాకెట్లు, సర్ఫ్ ప్యాకెట్లు, సబ్బులతో సహా అన్ని రకాల సరుకులు అందజేశారు. రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే సీఎం కేసీఆర్ కనీసం ఫామ్ హౌస్‌లో ఉంటూ కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షంగా కారకులయ్యారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. వరదల్లో చిక్కుకుని మతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ.5లక్షల రూపాయలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సహాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని అన్నారు. వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి 30,000/- రూపాయలు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు ఎల్లారెడ్డి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

జూలైలో కురిసిన వర్షం పెద్ద ఉపద్రవం

జూలై మాసం ఉత్పత్తి 44%, రవాణా 54%
45 కోట్ల రూపాయల నష్టాలలో ఏరియా
భారీ వర్షం లో ఓసి-3 క్యాంపు లోని 800 మందిని కాపాడాం
ఏరియా జీఎం శ్రీనివాసరావు



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జూలై నెలలో కురిసిన భారీ వర్షం బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగించడమే కాకుండా గొప్ప ఉపద్రవాన్ని తెచ్చిపెట్టిందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎం కార్యాలయంలో ఉత్పత్తి, ఉత్పాదకత పై నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం భూపాలపల్లి ఏరియాకి జూలై నెల కోసం నిర్దేశించిన 3,38,000 ల టన్నులకు గాను 1,50,023 టన్నులతో 44శాతం, రవాణా 3,38,000 ల టన్నులకు గాను 1,83,920 టన్నులతో 54 శాతం, ఓబి రిమూవల్ లక్ష్యంలో 45శాతం సాధించడం జరిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం నాలుగు నెలలకు గాను ప్రోగ్రెసివ్ 66% సాధించడం జరిగిందన్నారు. మొన్న కురిసిన వర్షాలలో ఓసి 2 లో 544 మిల్లీమీటర్లు, ఓసి 3 లో 555 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా మొత్తం 95 షిఫ్టులు నష్టపోవడం జరిగిందని తద్వారా రెండు ఓసి లలో కలిపి 22 కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూడడం జరిగిందని తెలిపారు. ఓసి త్రీ క్యాంపులో భారీ వర్షం వరదల్లో చిక్కుకున్న 800 మందిని నడుము లోతు నీళ్లలో నుండి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు. ఓసి త్రీ లో చేరుకున్న నీటిని మోటార్ల ద్వారా యుద్ధ ప్రాతిపదికన తోడడం జరుగుతుందని తిరిగి ఉత్పత్తి సాధించడానికి పది రోజులు పట్టొచ్చు అన్నారు. ఏరియాకి ఉద్యోగుల గైర్హాజరు శాతం శాపంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. రానున్న ట్రామర్లు, హాలర్ ఆపరేటర్లు, లైన్ మెన్,కోల్ కట్టర్ లు కరువయ్యే అవకాశం ఉందని కారణం ఉద్యోగులు ఎవరూ ఆ ప్రమోషన్లు తీసుకోవడానికి సుముఖంగా లేరని, దానికి కారణం అండర్ గ్రౌండ్ లో పనిచేసే ఉద్యోగులు సర్ఫేస్ కి రావడం కష్టం కనుక ప్రమోషన్లకు ఇష్టపడటం లేదని వివరించారు. ఏరియా గతేడాది ఈ నెల వరకు 162 కోట్ల రూపాయల నష్టాలలో ఉండగా జూన్ 2023 వరకు 117 కోట్ల రూపాయల నష్టాన్ని అధిగమించడం జరిగిందని దానికి గాను 2 లక్షల టన్నుల అధిక బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని గర్వంగా తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఏజిఎం జోతి, సీనియర్ పీఓ శ్యాం ప్రసాద్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల సమాచారం ఉంటే తెలపాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్




నవతెలంగాణ-భూపాలపల్లి

మావోయిస్టులు కనిపిస్తే సమాచారం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టుల కోసం జయశంకర్ భూపాల పల్లి జిల్లా పోలీసులు గ్రామాల్లో ప్రచారం చేపట్టారన్నారు. జూలై 28 నుండి ఆగస్ట్ 3 వరకు మావోయిస్ట్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రతి గ్రామంలో మరియు మారుమూల అటవీ గ్రామాల్లో సమాచారం మాకు, బహుమతి మీకు, అనే సందేశం తో కూడిన గోడపత్రికలను విరివిగా అంటించడం జరుగుతుందన్నారు. మావోయిస్టులు తమ అసాంఘిక కార్యకలాపాలతో అభివద్ధిని అడ్డుకుంటున్నారని, అమాయక ప్రజలను దోచుకుంటున్నారని, ప్రజలను అభివద్ధికి దూరం చేస్తున్నారన్నారని ఎస్పీ గారు పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పేరిట అమాయకపు ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరూ మావోయిస్టుల మాయలో పడొద్దని, మావోలు హింసాయుత పద్ధతులు విడనాడాలని, జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని ఎస్పీ పిలుపునిచ్చారు. మావోయిస్టుల సమాచారం తెలిసిన వారు 8712658100, ఎస్పీ భూపాలపల్లి, 8712658101 భూపాలపల్లి ఓ ఎస్ డి అశోక్ కుమార్ గారికి గానీ, 8712658104 కాటారం డిఎస్పీ, 87126 58103 డిఎస్పీ భూపాలపల్లి కి గానీ లేదా స్థానిక పోలీసు అధికారులకు ఫోన్ చేసి ఫోన్ సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన ఇచ్చిన వారికి మావోల స్థాయిని బట్టి 5 లక్షల నుంచి 20 లక్షల వరకు బహుమతి ఇస్తామని ఎస్పీ పుల్లా కరుణాకర్ గారు ప్రకటించారు. అలాగే సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారాయణరెడ్డి



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న, ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన పలు కుటుంబాలను పరమార్శించి,ఓదార్చారు. అనంతరం ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి చేయుతనిచ్చారు. సర్పంచ్ సిద్ది లింగమూర్తి, రాజుయాదవ్ పాల్గొన్నారు.

బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ చేయూత



నవతెలంగాణ-దేవరుప్పుల

బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉంటున్నాడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన సంపంగి సత్తయ్య ఇటీవల మృతిచెందాడు. మంగళవారం వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు పరామర్శించి మంత్రి ఎర్రబెల్లి ఆదేశానుసారం యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ ,మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ,శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు బోరేం నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు గోడిశాల బిక్షపతి, మానుపాటి ఉపేందర్, చంద్రగిరి సంపత్ ,దూడల సోమయ్య, గణపాక రవి, ఉంగూరి భాస్కర్, జోగు శ్రీశైలం, బొంత కొండయ్య ,వరికుప్పల కొండయ్య, సంపంగి యాదయ్య, రుద్రోజు యాకాంత చారి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి ఆశయసాధన కృషి : వ్యకాసా



నవతెలంగాణ-లింగాలగణపురం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత అమరజీవి కాచం కృష్ణమూర్తి ఆశయసాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరు వెంకట్ రాములు అన్నారు. మంగళవారం మండలం లోని పటేల్ గూడెం గ్రామం కాచం కృష్ణమూర్తి నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత అమరజీవి కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా సింగారం రమేష్ వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆరు వెంకట్ రాములు పాల్గొని కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ కాచం కృష్ణమూర్తి చేసినసేవలు గణనీయమని వారి ఆలోచన విధానాల్లో మేము ముందుకు సాగుతామని అన్నారు కాచం కృష్ణమూర్తి నగర్ లో ఉన్నటువంటి నిరుపేదలందరకి పట్టాలిచ్చి డబ్బులు బెడ్రూంలో కట్టి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుడి దేవదానం, గోసంగి శంకరయ్య, ఉపేందర్, కడారి శీను,గుగ్గిళ్ళ సుధాకర్,కర్రె నరేష్, పాలమాకుల రవి , పెంటల రాజు, కోరుగల్లు యాక నల్ల కుమార్, గోసంగి సందీప్ తదితరులు పాల్గొన్నారు

ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని బమ్మెర గ్రామాన్ని వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ తో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడుతూ నీటి వసతి కలిగి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం మొక్కలకు డ్రిప్పు సదుపాయానికి అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు గడించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు 90% రాయితీని, డ్రిప్పు పైపులకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీ, బీసీలకు 90% శాతం, ఇతరులకు 80శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. రైతు భీమాకు దరఖాస్తులు చేసుకొని రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రైతు బీమాకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు అర్హులని అన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ లను, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ను అందుబాటులో ఉన్న ఏఈఓ లకు అందజేయాలని తెలిపారు. రైతు బీమాలో ప్రతి రైతు పేరున 3556 ప్రీమియం చెల్లిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు గ్రామీణ ప్రాంతాలతో పాటు ఆవాస ప్రాంతాల రైతులను సర్పంచులు ఎంపీటీసీలు రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లు ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిణి జాటోత్ రాధిక , గ్రామ రైతులు రైతులు పాల్గొన్నారు.



ఘనంగా కాసం వర్ధంతి

నవతెలంగాణ-దేవరుప్పుల

రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ భూమిక పోషించి ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు కాసం కృష్ణమూర్తి 17వ వర్ధంతిని మండల సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాసం కృష్ణమూర్తి స్వగ్రామం మండలంలోని నీర్మాల గ్రామంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కాసం కృష్ణమూర్తి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం కొనసాగుతుందని,కాసం ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. పద్యం బిక్షపతి ,ఇంటి వెంకట్ రెడ్డి, వడ్లకొండ సత్తయ్య ,ఎం హుస్సేన్ ,సింగారపు అయోధ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు .